అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
శుక్రవారం 20.01.2023









ప్రతి ఒక్కరికి కంటి వైద్య పరీక్షలు

100శాతం విజయవంతం చేస్తాం : మంత్రులు   జిల్లాల్లో లాంఛనంగా 'కంటి వెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి కంటి వైద్య పరీక్షలు చేస్తారని, అర్హులందరు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని రాష్ట్ర గిరిజన, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధి గుమ్ముడూరు13వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావుతో కలిసి మంత్రి ప్రారంభించి. కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవ సభలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఈనెల 18న ఖమ్మం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19 నుంచి కంటి వైద్య పరీక్షల శిబిరాలను ప్రారంభించినట్టు తెలిపారు. ప్రతి ఒక్క నిరుపేదకు ఖర్చుతో కూడిన కంటి వైద్య పరీక్షలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో వంద రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఇంటింటికి కంటి పరీక్షల సమాచారం అందజేస్తామని ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో అధికారులు సమన్వయంతో చేపట్టి విజయవంతమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేసి కంటి పరీక్ష చేయించుకునే విధంగా కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పదిమందితో కూడిన 38 బృందాలు నిర్విరామంగా 461 గ్రామపంచాయతీలతోపాటు నాలుగు మున్సిపాలిటీలలోని 82 వార్డుల ఉన్న ప్రజలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 గంటల నుండి కంటి వైద్య పరీక్ష కేంద్రాలు పనిచేస్తాయన్నారు. కంటి సమస్యలను బట్టి కళ్ళజోళ్ళ అందజేస్తారని, రీడింగ్ కళ్ళజోళ్ళు అదే రోజునే ఇస్తారన్నారు. ప్రిస్క్రిప్షన్ కళ్ళజోళ్ళు రెండు వారాలకు బార్‌కోడ్ సమాచారంతో అందజేస్తామన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అశ్రద్ధ చేయకుండా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కళ్ళతోటే ప్రపంచాన్ని చూడగలుగుతామని, చూపు కోల్పోతే పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... కంటి వైద్య పరీక్షలను ఉచితంగా అందించి నిరుపేదల జీవితాలను ఆనందమయం చేస్తున్నదన్నారు. అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, కంటి వెలుగు నోడల్ అధికారి శ్రీనివాస్, గుమ్మడూరు 13 అవార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, డీఎంహెచ్ఓ హరీశ్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓ ఉమా గౌరీ, డాక్టర్ అంబరీష, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' దేశానికే ఆదర్శం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం పాలకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు-2 కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ వీరమనేని యాకాంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ కంటి వెలుగులో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 75 ఏళ్ల చరిత్రలో లేని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. గత పాలకులు బొమ్మెర, పాలకుర్తి, వల్మీడీ, ప్రాంతాలను పట్టించుకోలేదన్నారు, బసవ పురాణం రచించిన తొలి తెలుగు విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు, మహా భాగవత గ్రంథాన్ని రచించిన బమ్మెర పోతన, రామాయణ సష్టికర్త వాల్మీకి మహర్షి పుట్టిన గ్రామాలను సీఎం కేసీఆర్ సహకారంతో టూరిజం కారిడార్‌గా అభివద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకే సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల పట్ల దృష్టి సాధించారన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ఢిల్లీ, పంజాబ్, కేరళ, రాష్ట్రాల సీఎంలు అమలు చేయనున్నట్లు ఖమ్మం సభలో ప్రకటించారన్నారు. జనగామ జిల్లా కేంద్రంగా క్యాంపు ఏర్పాటు చేసి, అవసరమైన వారందరికీ కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. జనగామ డీసీపీ సీతారాం, డీఆర్‌డీఓ రామ్‌రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, ఏపీడి నూరొద్దీన్, వైద్యాధికారి హరికృష్ణ రెడ్డి, జెడ్పీటీసీ పుష్కారి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ మదార్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఏపీఎం రమణాచారి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు..

కంటి వెలుగు దేశానికి ఆదర్శం

కొడకండ్ల : నిరుపేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి నిరుపేదలకు వైద్యం అందేలా కృషి చేస్తున్నాడని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని రామవరం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మంత్రి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. మండలంలో మూడు నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ డీసీసీ బి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్పీటీసీ సత్యమ్మ, ఎంపీపీ జ్యోతి, సర్పంచ్ మందుల శిరీష మల్లేష్, ఎంపీటీసీ చెంచు మణెమ్మ రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, మండల అధ్యక్షుడు రామోజీ, కలెక్టర్ శివలింగయ్య పాల్గొన్నారు.



ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యం

రాయపర్తి : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ గోపితో కలిసి రెండవ విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమా వేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. రాయపర్తి మండలంలో 26 రోజులపాటు కంటి పరీక్షలు నిర్వహిస్తా మని తెలిపారు. 800 కళ్ళ అద్దాలు ఇప్పటికే వచ్చాయని అవసరమైన కళ్ళ అద్దాలు పది రోజుల్లో పూర్తిస్థాయిలో అం దుబాటులోకి వస్తాయన్నారు. కంటి సమస్యల నివారణలో నిక్షితులైన డాక్టర్లకు శిక్షణ ఇచ్చి కంటి వెలుగు కేంద్రాలకు పంపించినట్లు తెలిపారు. కంటి వెలుగు కేంద్రంలో అధునాతన ఎలక్ట్రానిక్ పరికరాలతో కంటి సమస్యలను గు ర్తించనున్నట్టు వివరించారు. ఆడబిడ్డల పెళ్ళిల కోసం తల్లిదండ్రులు కష్టపడే కాలం పోయిందని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకుం టున్నాడని కొనియాడారు. రైతన్న అభ్యున్నత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ఒక పథకం అత్యున్నతమైందని అన్నారు. కాలి బిందెలతో నీళ్ల కోసం రోడ్డెక్కి ధర్నాలు చేసే రోజులు పోయాయని గోదావరి జలాలను గడపగడపకు తీసుకువచ్చిన ఘనుడు కేసీఆర్ అని అభివర్ణించారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభంజనం అని ప్రజలకు సంక్షేమ ఫలాలు మరిన్ని చేకూరుతాయని తెలిపారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. డీపీఓ కల్పన, జడ్పీ సీఈఓ సాహితీ మిత్ర, నరేష్ కుమార్ నాయకు , డిప్యూటీ డైరెక్టర్ పుష్ప, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ వెంకటేష్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, తహశీల్దార్ సత్యనా రాయణ, ఎంపీడీఓ కిషన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు నరసింహ నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు రాధిక సుభాష్‌రెడ్డి, రాంచందర్ పాల్గొన్నారు



దేహ దారుఢ్యం, మానసికోల్లాసం, స్నేహాభావానికి క్రీడలు : జిల్లా అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

దేహ దారుఢ్యానికి, మానసికోల్లాసానికి, స్నేహభావానికి క్రీడలు దోహదపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వైవీ గణేష్ అన్నారు. వల్లాల కిష్టయ్య స్మారకార్థం ములుగు మండలం జాకారం గ్రామంలో 15 రోజులుగా ఉమ్మండి వరంగల్ 45 మ్యాచ్‌లు విరామం లేకుండా ఆడారు. ఈ స్మారక టోర్నమెంట్‌లో గెలుపొందిన విన్నర్, రన్నర్లకు గురువారం బహుమతులు ప్రధానం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ వైవీ గణేష్, ఎస్సై లక్ష్మారెడ్డి, రత్న హెూటల్ యజమాని ముప్పిడి శ్యామ్ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు, ఎమ్మెల్యే సీతక్క తనయుడు సూర్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఫైనల్ మ్యాచ్ లో మొదటి స్థానం నిలిచిన ములుగు అఫ్రోజ్11 టీంకు మెమొంటోతో పాటు రూ.20వేల నగదు బహుమతి, రెండవ స్థానంలో నిలిచిన ములుగు ఆదర్శ యూత్‌కు మెమంటోతో పాటు రూ.10వేల నగదు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళితో కలిసి అందజేశారు. మ్యాన్ అఫ్ ద టోర్నీగా సురేష్, మ్యాన్ అఫ్ ద మ్యాచ్‌గా కార్తీక్‌కు సీనియర్ జర్నలిస్ట్ పిట్టల మధుసూదన్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గంధ్రత్ దామోదర్, ఎండీ లాల్ పా, ఉప సర్పంచ్ ఈర్ల ప్రశాంత్, వార్డు సభ్యులు రాణా ప్రతాప్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- జయశంకర్-భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. జిల్లా పోలిస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్య కారణాల వల్ల హెూంగార్డు లక్ష్మీనారాయణ మృతి చెందాడు. గురువారం హెూంగార్డు వెల్ఫేర్ ఫండ్‌తో పాటు తోటి హెూం గార్డులు జమ చేసిన రూ.70 వేల చెక్కును హెూంగార్డు సతీమణి రమకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి పోలిస్‌శాఖ సహాయం ఉంటుందని, శాఖ పరంగా రావాల్సిన ప్రయోజనాలన్నీ త్వరితగతిన వచ్చేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బండ సతీష్, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఏఎమ్మార్ కొత్త ఆంక్షలు తొలగించాలి

- లేదంటే బొగ్గు తవ్వకాలు అడ్డుకుంటాం
- భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం గ్రామ ఓసీపీ బ్లాక్-1 ఉపరితల గని తవ్వకాల్లో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని లేదంటే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటామని భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్, ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య హెచ్చరించారు. గురువారం ఏఎమ్మార్ సీపీఆర్వో మల్లేష్ కు నిర్వాసితులతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుంట భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపిన ఏఎమ్మార్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం చివరి దశలో భూ యజమానులే ఉద్యోగాలు చేయాలని, అఫిడవిట్‌లు చెల్లవని, స్థానికులే ఉద్యోగాలు చేయాలని, తహశీల్దార్ కార్యాలయం నుంచి నివాస ధ్రువీకరణ పత్రాలు తేవాలని, లెట్ అడ్మిట్ చేసిన నిర్వాసితులను ఏళ్లుగా తిప్పుకోవడం తదితర ఆంక్షలతో భూ నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని హెచ్చరించారు. గతంలో ఇచ్చినట్లు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఎస్ జెన్కో, ఏఎమ్మార్ అధికారులు 25-11-2017న బొగ్గు తవ్వకాల కోసం భూమిపూజ నిర్వహించినప్పుడు నిర్వాసితులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఇప్పటివరకు 14వ విడతలుగా ఉద్యోగాల ప్రకటనలు చేసిన క్రమంలో భూములు కోల్పోయిన కుటుంబాల్లో ఎవరు చేయలేని కారణంగా ఇతరులకు అమ్ముకోవడానికి ధ్రువీకరణ పత్రాలు సమర్పించారన్నారు. కానీ 15వ విడతలో స్థానికులకే ఉద్యోగాలు ఇస్తామంటూ తదితర కొత్త నిబంధనలు ప్రవేశ పెట్టి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వ్యవసాయ భూములు కోల్పోయి ఎలాంటి పనులు లేక గని హద్దులో నివసిస్తున్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు సీఎస్సార్ నిధులతో ఉపాధి కల్పించాలని కోరారు. లేదంటే బొగ్గు తవ్వకాలను అడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు ఇందారపు చెంద్రయ్య, రామిడి గట్టయ్య, ఆర్ని సత్తయ్య, కేశారపు చెంద్రయ్య, రావుల అంజయ్య,బొబ్బిలి రాజు, పన్నాల ఓదేలు,రామిడి శ్రీనివాస్, అజ్మత్ అలీ, కుంట సది,దుర్గ ప్రసాద్,నారమల్ల రాజయ్య,ప్రభాకర్,తాండ్ర సదయ్య తోపాటు 200 మంది పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన పేదలకు పట్టాలి ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పస్రా గ్రామపంచాయతీ పరిధి సర్వే నెంబర్109లో గుడెసెవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. 109 సర్వే నెంబర్‌లో 2022 జూన్ నెలలో ప్రభుత్వ భూమి అని తాసిల్దార్ స్వాధీనపరచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో ఈ భూమిని పేదలకు పంచాలని ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే భూస్వాములు హైకోర్టుకు పోయి స్టే తెచ్చుకునేందుకు పోలిస్‌స్టేషన్‌లో గుడిసె వాసులపై కేసులు పెట్టిస్తున్నారన్నారు. భూస్వాములు 40 సంవత్సరాలు నుండి కాస్తు లేకుండా ఇక్కడ పేద రైతులను అడ్డం పెట్టుకొని పెత్తనం చేయడం సరికాదన్నారు. 60 ఏళుగా ఏ భూస్వామి కాస్తు లో లేడని అన్నారు. కాగా రఘు మోహన్‌రావు ఒక రైతును అడ్డం పెట్టుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. 20 ఏళు గ్రామపంచాయతీ అంగడి నడిపించిన భూమిని కొని తాను పేద రైతును అని పేర్కొంటూ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. ఈ భూములు ఎవరు కొనవద్దని 20 ఏళ్లుగా ఎర్రజెండాలు పాతామని, పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. భూస్వాముల అండతో రియల్ ఎస్టేట్ వ్యాపారం నడిపిస్తున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా ఈ భూమిని ప్రభుత్వ భూమిగా తేల్చి అర్హులైన పేదలకు పంచి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొదిళ్ళ చిట్టిబాబు, అంబాల పోషాలు, జిట్టబోయిన రమేష్, పోకల సువర్ణ పాయం శారద, పల్లపు రాజు, కందుల రాజేశ్వరి, రాజేశ్వరి అంబాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

బంజరా కాలువ సమస్యను పరిష్కరిస్తా

మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని పాంనూర్ గ్రామంలో గురువారం మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కోతి రేణుకా రాములు నివాసంలో గ్రామస్థులతో కలిసి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో సర్పంచ్ అభ్యర్థన మేరకు ఎన్నో ఏండ్లుగా సాగునీటి విషయంలో మరమ్మతుకు నోచుకోలేక సమస్య అలాగే ఉందని, ప్రత్యేక చొరవతో సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కారమేయ్యేలా చూస్తానని కడియం హామీనిచ్చారు. అనంతరం పాంనూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ కలకోల మహేందర్ అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, జిల్లా రూరల్ అధ్యక్షుడు బెలిదే వెంకన్న, ఎంపీటీసీ బూర్ల లతాశంకర్, పురుమాని రజాక్ యాదవ్, సీనియర్ నాయకులు నీల గట్టయ్య, నీరటి ప్రభాకర్, అయోధ్య కడియం యువసేన మండల అధ్యక్షులు జీడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రాజీనామాకు సిద్ధం....



- బీఆర్ఎస్ సభ విజయవంతంతో సంజయ్, కిషన్‌రెడ్డి, రేవంత్‌కు పిచ్చిలేసింది : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మన రాష్ట్రం కంటే ఎక్కువ అభివృద్ధి జరిగితే రాజీనామా చేయడానికి సిద్ధమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రకటించారు. గురువారం సాయంత్రం హన్మకొండ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మన్ననలు పొందారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఎంతో మంది ముఖ్యమంత్రులు అభినందించారన్నారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు విమర్శలు చేయడం మానుకోవడం లేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అధ్యయనం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, మన రాష్ట్రం కంటే ఆ రాష్ట్రాల్లో ఎక్కువ అభివృద్ధి జరిగితే రాజీనామాకు సిద్ధమని ప్రకటించినా బీజేపీ నేతలు ముందుకు రావడం లేదన్నారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం కావడంతో బండి సంజయ్, కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డికి పిచ్చిలేసిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల్లో వణుకుపుట్టిందన్నారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం భావ్యం కాదన్నారు. ఎంపీ అయి వుండి ఒక్క మంచి పనైనా కరీంనగర్‌లో చేసినవా ? అని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు అభినందిస్తే, రాష్ట్ర బీజేపీ, కాంగ్రెస్ నేతలకు అవి కనపడకపోవడం విచారకరమన్నారు. బీజేపీ నేతలు కేంద్రంలో ఉండి నిధులు ఇవ్వడం లేదన్నారు. అయినా సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధికి దళిత బంధు, రైతుబంధు, మిషన్ భగీరథ వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో దేశంలో ఈ పథకాలను అమలు చేస్తామని సీఎం కేసీఆర్ బహిరంగసభలో ప్రకటించారన్నారు. నేటికీ పలు గ్రామాల్లో కరెంటు, సాగునీరు లేకపోవడం శోచనీయమన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటికీ విభజన చట్టంలో రాష్ట్రానికి ఇవ్వాల్సిన సంస్థలను ఇవ్వలేదన్నారు. సంజయ్, కిషన్‌రెడ్డికి దమ్ముంటే రాష్ట్రానికి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని, గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీలను తేవాలని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి తెలివితక్కువగా మాట్లాడుతున్నాడన్నారు. కర్నాటకలో మాజీ సీఎం కుమారస్వామి పాదయాత్ర ఉండడంతో బహిరంగ సభకు హాజరు కాలేక పోయారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ భ్రష్టుపట్టిపోతుందని, కాంగ్రెస్ ఉండాలని తాము కోరుకుంటుంటే, వారే నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇకనైనా రేవంత్ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ఖమ్మం సభను విజ యవంతం చేసిన ఖమ్మం, మహబూబాబాద్, సూర్యా పేట, భద్రాద్రి జిల్లాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ నేతలు కళ్లున్న కబోదులు : ఛీఫ్‌విప్

బీజేపీ, కాంగ్రెస్ నేతలు కళ్లున్న కబోదులని ఛీఫ్ విప్, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి సీఎం అభివృద్ధి చేస్తున్నా అవేవి బీజేపీ, కాంగ్రెస్ నేతలకు కనిపించడం లేదన్నారు. ఆ నేతలు తమ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని పరీక్షించుకుంటే అభివృద్ధి కనవడుతుందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ కనుమరుగవుతుందన్నారు.

రిజర్వేషన్ల ఎత్తివేతకు బీజేపీ కుట్ర

: ఎమ్మెల్యే అరూరి రమేష్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తివేయడానికి కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆరోపించారు. ప్రధాని మోడీ అన్నిరంగాలను ప్రైవేటు పరం చేయడం వెనుక అదే కుట్ర దాగి ఉందన్నారు. ప్రయివేటుపరం చేసిన అన్ని సంస్థలను తిరిగి ప్రభుత్వపరం చేస్తామన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఖమ్మం బహిరంగసభ విజయవంతమైతే బీజేపీ, కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబర్దార్ అంటూ బీజేపీ నేతలను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీ పసునూరి దయాకర్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపనేని నరేందర్, కుడా చైర్మెన్ సుందర్‌రాజ్ యాదవ్, గాంధీనాయక్, లలితా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి లేడీస్ క్లబ్... బొమ్మల కొలువు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా సింగరేణి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ (బంగ్లాస్ ఏరియా)లో బొమ్మల కొలువు కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి సేవా అధ్యక్షురాలు బళ్లారి మాధవి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎం పల్లవి చంద్రశేఖర్ హాజరయ్యారని ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. క్లబ్ ఆవరణాన్ని బొమ్మలతో, ముగ్గులతో సాంప్రదాయ పద్ధతిలో తీర్చిదిద్దిన ప్రతి ఒక్కరిని అభినందించారు. లేడీస్ క్లబ్ సెక్రటరీ వాసవి జీఎల్ ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారుల సతీమణులు నృత్య, హాస్య నాటికలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జయ శ్రీ సాంబయ్య జి ఎం సేఫ్టీ ఆర్జీ 3 రీజియన్, హైమ కష్ణ ప్రసాద్ లేడీస్ క్లబ్ కోశాధికారి, మణి భాను ప్రసాద్ లేడీస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ, లేడీస్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ -తాడ్వాయి



ఈనెల ఫిబ్రవరి 1 నుండి 4 వరకు జరిగే మినీ మేడారం జాతర(మండే మెలిగే పండుగ)కు సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసే పనులు అధికారులు సకాలంలో పూర్తి చేయాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. గురువారం మండ లంలోని మేడారం పరిసర ప్రాంతాలను వివిధ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, బ్యాటరీ అఫ్ టాప్స్, తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్, వైద్య సౌకర్యాలు రవాణా శాంతి భద్రతలు తదితర అం శాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం మినీ జాతర విధుల నిర్వహణలో వివిధ శాఖల సమన్వయంతో సెక్టార్లుగా విభజించి వివిధ శాఖల అధికారులను ఏర్పాటు చేశారు. వారు పనులు సకాలంలో నాణ్యతగా పూర్తయ్యేలామ చూడాలని ఆదేశించారు. ఏటూరు నాగారం ఐటీడీఏలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయం చేసుకొని మినీ జాతరకు మంజూరైన పనులన్నీ వచ్చే వారంలోగా పూర్తి చేసేలా చూడాలన్నారు. పనులు పూర్తి చేయని అధికారులపై చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీడీటీడబ్ల్యూ పోచం, డీపీఓ వెంకయ్య, ఎస్ఓ రాజ్‌కుమార్, ఐటీడీఏఓ దామోదర స్వామి, జీసీసీ జనరల్ మేనేజర్ ప్రతాపరెడ్డి, నవీన్, ఎంపీడీసీఎల్ ఏఈ వేణుకుమార్, తదితరులు పాల్గొన్నారు.





పుట్ట లింగమ్మ టోర్నీ విజేత భూపతిపూర్

నవతెలంగాణ-మహాముత్తారం

మండల పరిధి పెగడపల్లిలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో గోదావరి హరిహక ప్రాంతాల గ్రామాల ఇన్విటేషన్ టీములు అత్యధికంగా పాల్గొనగా ఫైనల్‌లో భూపతిపూర్ విజేతగా నిలించింది. గురువారం భూపతిపూర్‌కు ప్రథమ బహుమతిగా రూ 8000, బోర్ల గూడెంకు ద్వితీయ బహుమతి రూ 5000, అటవీశాఖ భూపాలపల్లికి తృతీయ బహుమతి రూ 2000తోపాటు షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు హర్షిణి రాకేష్ హాజరై మాట్లాడుతూ.. అటవీ ప్రాంత యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిం చాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపు ఓటము లు సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం టోర్న మెంట్ నిర్వాహకులు బోడ బాలాజీనీ అభినం దించా రు. సర్పంచ్ కొర్ర వినోద జగపతి నాయక్, ఎంపీటీసీ జాటోత్ వసంతరూపానాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాల్వచెర్ల రాజు, యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, బోర్ల గూడెం సర్పంచ్ గంట వనజ కొండాల్ రెడ్డి, కనుకనూర్ సర్పంచ్ కుడుముల లక్ష్మి, డైరెక్టర్ సుజాత, గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గయ్య, పర్తి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







'రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం'

నవతెలంగాణ-మంగపేట

మండలంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కరమవుతాయని డిప్యూటీ తహసీల్దార్ జె మల్లేశ్వరరావు, ఆర్ కుమారస్వామి తెలిపారు. గురువారం మండలంలోని తొండ్యాల లక్ష్మీపురం, మల్లూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించామని, జఠిల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి మీ సేవా ద్వారా పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల సంపత్‌రెడ్డి, కసుకుంట్ల రామ్మూర్తికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చొరవతో మంజూరైన రూ.లక్ష 60వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. అనంతరం గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు సొసైటీ చైర్మెన్ పొరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి తాత బిల్ల మల్లారెడ్డి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

స్థలం కోసం కత్తులతో దాడి

ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

గ్రామపంచాయతీ స్థలం కోసం ఇరువర్గాలు కత్తులతో దాడి చేసుకున్న సంఘటన మండలంలోని బుర్రకాయల గూడెంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే... బుర్రకాయాల గూడెంకు ప్రభుత్వం నూతనంగా గ్రామపంచాయతీ భవనం మంజూరు చేసింది. దీంతో సర్పంచ్ కాలియా రజిత బాబు శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసేందుకు తేది ఖరారు చేసుకున్నారు. ఈ క్రమంలో శిలాఫలకం ఏర్పాటు చేస్తుండగా ఆ స్థలం తమదంటూ ఎంపీటీసీ కాలియా సాగర్ ప్రవీణ్ బాబు కాలియా గోపాల్ అడ్డుకున్నారు. దీంతో తుమ్మల నాను, తుమ్మల రవీందర్ ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఎంపీటీసీ వర్గం కత్తులతో నాను, రవీందర్‌పై దాడి చేసి గాయపరిచారు. ఇద్దరిని భూపాలపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సీఐ పులి వెంకట్‌గౌడ్, ఎస్ఐ అభినవ్, తహసిల్దార్ సతీష్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకొని ఇరు వర్గాలకు నచ్చజెప్పారు. ప్రస్తుతం ఆ గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొనగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



చెరువులో పడి మహిళ మృతి

నవతెలంగాణ-మంగపేట

చెరువులో పడి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని బాలన్నగూడెంలో చోటుచేసుకుంది. గురువారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన చెరుకుల సూరమ్మ(45) తరచూ సొమ్మతో బాధపడుతోంది. సంక్రాంతి పండగ సందర్భంగా రెండు మూడు రోజులుగా మద్యం సేవిస్తూ మతిస్థిమితం లేకుండా గ్రామంలో తిరుగుతోంది. ఈ క్రమంలో భర్త లక్ష్మయ్యతో ఇంట్లో గొడవపడి మనస్థాపానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయింది. మూడు రోజులుగా సూరమ్మ ఆచూకి కోసం భర్త లక్ష్మయ్య కొడుకులు, బంధువులు వెతికినా జాడతెలియ లేదు. గురువారం గ్రామంలోని పెద్ద చెరువు కింద నాట్లు పెట్టడానికి చెరువులో చాపలు పట్టడానికి వెళ్లిన గ్రామస్తులకు చెరువులో మహిళ మృతదేహం కనిపించింది. సూరమ్మ భర్త లక్ష్మయ్య కొడుకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా సూరమ్మ మృతదేహంగా గుర్తించారు. భర్త లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తాహిర్ బాబా తెలిపారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు అంబటి మల్లయ్య(62) వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ గురై గురువారం మృతిచెందాడు. ఎస్ఐ అభినవ్ వివరాల ప్రకారం మల్లయ్య వ్యవసాయ పొలంలో మోటార్ వేస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటన స్థలా న్ని పరిశీలించి వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



క్రీడా దుస్తులు అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కొదురుపల్లి గ్రామపంచాయతీ పరిధి 20మంది వాలీబాల్ క్రీడాకారులకు గురువారం మాజీ జెడ్పీటీసీ, ప్రస్తుత మహదేవపూర్ సహకార బ్యాంకు చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి వాలీబాల్, వాలీబాల్ క్రీడా దుస్తులు అందజేశారు





'అంధత్వ నివారణకు కంటి వెలుగు'

- ములుగు జిల్లాలో ఘనంగా ప్రారంభం

నవతెలంగాణ -ములుగు

అంధత్వ నివారణకు 'కంటి వెలుగు' అని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవర ణలో ఏర్పాటు చేసిన రెండో దశ కంటి వెలుగు కార్యక్రమ శిబిరాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష మిషన్లు, కంటి అద్దాలు, నమోదు ప్రక్రియ ట్యాబ్‌ల వివరాలను వైద్య బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ నేత్ర పరీక్ష చేయించుకున్నారు. రెండవ విడత లో ప్రతిఒక్కరికి కంటిపరీక్ష నిర్వహించేలా 20 టీంలుగా కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఇప్పటికే 17వేల863కు పైగా కళ్లద్దాలు తెప్పించామన్నారు. అవసరం మేరకు ప్రిస్క్రైబ్డ్ కళ్లద్దాలను కూడా ఆర్డర్ చేసి ఆశా, ఏఎన్ఎంల ద్వారా అందిస్తామన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరాల వద్ద అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. కంటి పరీక్షలు చేసుకునే వారి నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేయాలని, ఈ కార్యక్రమాన్ని 100రోజులపాటు నిర్వహిస్తామన్నారు. డీఎంహెచ్ఓ అప్పయ్య, డీపీఓ కె వెంకయ్య, సర్పంచ్ బండారి నిర్మల ఎంపీఓ రోహిం, గ్రామ కార్యదర్శి మహేందర్, వైద్యులు ప్రవీణ్, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.



అంధత్వ నిర్మూలనే కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే

చిట్యాల : అంధత్వ నిర్మూలన సమాజ స్థాపనే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఒడితల గ్రామంలోని పీహెచ్‌సీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర సంక్షేమ పథకాలను దేశ మొత్తంగా అమలు చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ స్థాపించారన్నారు. కంటి వెలుగు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్ఎం కొత్తపెల్లి, లక్ష్మీపూర్ తండా, దూద్పల్లి, గ్రామాలలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ క్రాంతికుమార్ రెడ్డి, సర్పంచులు ఎర్రబెల్లి సాంబలక్ష్మి, జవహర్లాల్‌నాయక్, పులి వెంకటేష్, మండల అధ్యక్షులు ఆరెపెల్లి మల్లయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కామెడీ రత్నాకర్‌రెడ్డి, కోఆప్షన్ ఎండి రాజ మహమ్మద్, సర్పంచులు కచ్చు మల్లేష్, నారాయణరావు, తదితులు పాల్గొన్నారు.



సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

గోవిందరావుపేట : కంటి వెలుగు కార్యక్రమం పూర్తయ్యే వరకు వైద్య బృందాలు సమన్వయంతో పని చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ హరిబాబుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. డీఎంహెచ్ఓ అప్పయ్య, స్పెషల్ ఆఫీసర్, డీఆర్డీఓ నాగపద్మజ, వైద్యాధికారులు సుకుమార్, చంద్రకాంత్, ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీటీసీలు నాగలక్ష్మి, ఉమాదేవి, సర్పంచ్ ఈసం సమ్మయ్య, ఉప సర్పంచ్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం కంటి వెలుగు : ఎమ్మెల్యే రాజయ్య

లింగాలఘనపురం : రాష్ట్రంలో అంధత్వం నిర్మూలనే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు నెల్లుట్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ విజయమనోహర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యాన్ని అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ అభివద్ధి కోసం రాజకీయాల కచ్చితంగా అధిక నిధులు కేటాయిస్తారని తెలిపారు. చివరి క్షణం వరకు ప్రజా జీవితానికే అంకితం అవుతానని అన్నారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్‌లు గణపతి, శ్రీపాల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి లత, ఎంపీడీఓ మల్లికార్జున్, తహసీల్దార్ అంజ య్య, ఐకేపీ ఏపీఎం శంకరయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, జిల్లా దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, తదితరులు పాల్గొన్నారు.



అందరికీ కనువిప్పు లాంటిది

- ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం, దేశ ప్రజలందరికీ కనువిప్పు లాంటిదని తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో జీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే, ఇప్పగూడెం గ్రామంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, చిల్పూర్ మండలంలో శ్రీపతిపల్లి గ్రామంలో బొమ్మిశెట్టి సరితాబాలరాజు హాజరై కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం ప్రారంభించారు. కంటి పరీక్షలు వందశాతంపైగా నమోదయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ, అభివద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. కంటి వెలుగుతో గిన్నిస్ రికార్డులో రాష్ట్ర ప్రభుత్వం చరిత్రకు పరిచయమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డీఎస్, క్యుఎస్ జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, ఆర్డీఓ క్రిష్ణవేణి, డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్‌కుమార్, తహసీల్ధార్ పూల్‌సింగ్, ఎంపీడీఓ క్రిష్ణ, ఎంపీఓ సుధీర్, సర్పంచ్ సురేష్, పర్శరాములు, ఎంపీటీసీ గండి విజయలక్ష్మి, గన్ను నర్సింహులు, రాజు, కో ఆర్డినేటర్లు శ్రీధర్ రావు, రంజిత్ రెడ్డి, వెంకన్న శ్రీరాములు, పీఏసీఎస్ డైరెక్టర్లు సత్యం, యాకయ్య ఎల్లాగౌడ్, హరీష్, దయాకర్, మహేష్, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



కంటి సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ- కాటారం

కంటి వెలుగు కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని, కంటి సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాటారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జెడ్పి చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో విద్య వైద్యంపై ప్రభుత్వం దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని శ్రీధర్‌బాబు కోరారు. పల్లెల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించినప్పుడే పూర్తిస్థాయిలో వైద్యం అందుతుందని అన్నారు. డయాబెటిస్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఇబ్బందులకు గురవుతున్న వారిని గుర్తించి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్సలు అందించాలని కోరారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయ వం తంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం జక్కు శ్రీహర్షిని మాట్లాడుతూ 100 రోజుల కంటి వెలుగు కార్యక్రమంలో అందరికీ చికిత్సలు అందించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాటారం ఎంపీపీ పంతగాని సమ్మయ్య మాట్లాడుతూ... కాటారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక హాస్పిటల్‌గా గుర్తించాలని కోరారు. సర్పంచ్ తోట రాధమ్మ ఎంపీటీసీలు మహేష్ రవీంద్రరావు, జాడి మహేశ్వరి, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, వైద్యాధికారి మౌనిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు టి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్‌రావు, చీర్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, వార్డు సభ్యులు కొట్టే శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం రాజబాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

రఘునాథపల్లి : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కోరారు. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కమిటీ హాల్ వద్ద కంటి వెలుగు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. సర్పంచ్ పోకల శివకుమార్ గుప్త అధ్యక్షత జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల సౌకర్యం కోసం మౌలిక వసతులు ఏర్పాట్లను పరిశీ లించి పలు సూచనలు చేశారు. రఘునాథపల్లి గ్రామ అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని తెలిపారు.



సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

జిల్లాలో ఏర్పాటు చేసే కంటి వెలుగు శిబి రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఉన్న పెద్ద గ్రామపం చాయతీ పరిధి జనావాసాల్లో సైతం శిబిరాలు ఏర్పాటు చేస్తా మని అన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ప్రతి వారంలో 5 రోజులపాటు కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఒచడం జరుగుతుందని, రోజుకు ప్రతి శిబిరంలో 120 నుంచి 150 మందికి పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధం అయ్యామని అన్నారు. జిల్లాలో కంటి సమస్యలు ఉన్న 45వేలమందిని ప్రాథమికంగా గుర్తించామని, వీరితో పాటు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాకు ఇప్పటి వరకు 20 వేల రీడింగ్ కళ్ళద్దాలు వచ్చాయని, కంటి పరీక్షలు నిర్వహించిన తర్వాత అవసరమైన వారికి పంపిణీ చేస్తామన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ జనవరి 18న ప్రారంభిస్తే, ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పరిపాలిస్తున్న ఢిల్లీ పంజాబ్ రాష్ట్రాలలో ఇటువంటి కార్యక్రమం అమలు చేస్తామని తెలిపారని అన్నారు. కంటి వెలుగు క్యాంపుల వద్ద సమయం వృధా చేసుకోకుండా అధికారులు సూచించిన సమయంలో వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం ప్రదర్శించొద్దన్నారు. వైద్య బృందాలకు అవసరమైన వాహన, భోజన వసతు లను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. మండల కేంద్రంలో సీఈస రోడ్ల నిర్మాణానికి అదనంగా రూ.30 లక్షలు మం జూరయ్యేలా కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని, వై ద్యులకు అన్ని వసతులు ప్రభుత్వం కల్పించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అదనపు కలెక్టర్ దివాకర్, డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీఆర్డీఓ పీడీ పురుషోత్తం, సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, ఎంపీపీ రజిత రవి, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ అరుంధతి, సొసైటీ చైర్మెన్ పొరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వినియోగించుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసే కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ దృష్టి లోపం సమస్యలు పరిష్కరించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణిసిద్దు కోరారు. గురువారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి 10వ వార్డు పుల్లూరి రామయ్య పల్లి 12వ,13వవార్డు కాశీంపల్లిలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆమె హాజరై కంటి పరీక్షలు చేసుకున్నారు. ప్రతి వారంలో 5 రోజులపాటు కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తారన్నారు. రోజుకు ప్రతి శిబిరంలో 120 నుంచి 150 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలు ప్రైవేట్ ఆస్పత్రిలో దాదాపు నాలుగు వేలు ఖర్చు అవుతాయని, దీనిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ కమిషనర్ పూజారి అవినాష్, కౌన్సిలర్లు మంగళపల్లి తిరుపతి, బద్ది సమ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్,13వ వార్డు అధ్యక్షుడు గండి శ్రీనివాస్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి అశోక్, పోలవినే అశోక్, బ్రహ్మ రెడ్డి, బొంతల సతీష్, పులివేణు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేసుకోవాలి

- కౌన్సిలర్ పిల్లలమర్రి శారద నారాయణ

భూపాలపల్లి పట్టణంలోని మూడవ వార్డులో ఉన్న ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా కంటి పరీక్షలు చేసుకోవాలని మూడవ వార్డ్ కౌన్సిలర్ పిల్లలమర్రి శారద నారాయణ సూచించారు. గురువారం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో భాగంగా మూడవ వార్డులోని సీఆర్ నగర్, హనుమాన్ నగర్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమానికి హాజరై కంటి పరీక్షలు చేసుకున్నారు. కంటి సమస్యలను ప్రజలు సామాన్యంగా నిర్లక్ష్యం చేస్తారని, దీనివల్ల సమస్య తీవ్రతరమై కంటి చూపు పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఇందు కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరాల వద్ద ప్రజలు గుమిగూడకుండా ఏ సమయంలో రావాలనేది ముందస్తుగానే ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందించామన్నారు. కౌన్సిలర్లు చల్లా రేణుక, జక్కం రవికుమార్, కురిమిళ్ళ రజిత శ్రీనివాస్, బీఆర్ఎస్ 3వ వార్డు అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతి, లతోపాటు మున్సిపల్ అధికారులు వైద్య సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం ములుగు పట్టణ అధ్యక్షుడిగా అశోక్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం ములుగు పట్టణ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. సంఘం ములుగు పట్టణ అధ్యక్షుడిగా బొచ్చు అశోక్‌మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులను అన్ని రంగాలలో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ఉపాధ్యక్షులు దేవళ్ళ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కందికొండ కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా చల్లా లక్ష్మణ్, కోశాధికారిగా ఎర్ర శంకర్, సలహాదారులుగా కురిమిళ్ళ రాజేందర్, ప్రచార కార్యదర్శిగా కావటి కుమార్, కార్యవర్గ సభ్యులుగా పైడిపాల కుమార్, రాయిని వాసు చల్లా ప్రసాద్, మాగంటి నరేష్, సుంచు సురేష్, వల్లెపు శ్రీను, భోగిని సదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయం

- పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం చిల్పూర్ మండల కేంద్రంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాదం గట్టయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 26 నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే హాత్‌సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో జిల్లావ్యాప్తంగా హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర, గ్రామ గ్రామాన జెండా పండగ నిర్వహిస్తారన్నారు. పార్టీ నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. యాత్రలో భాగంగా ప్రతీ ఇంటికెళ్లి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టడమే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సాధనకై పార్టీ శ్రేణులంతా సమాయత్తం కావాలన్నారు. కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవీ తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు నారగోని పరమేశ్వర్, రాజేశ్వర్, వెంకటాచలం, చందు లాల్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి నీల రాకేష్, నాగబండి సంతోష్, మండల నాయకుడు యశ్వంత్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షుడు నల్ల ఎల్లయ్య, బీమగోని పవన్, మట్యాడ సునిల్, దార రాజు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని వనపర్తి గ్రామంలో చలికి వణుకుతూ బాధపడుతున్న వృద్దులకు గురువారం లయన్స్ క్లబ్ జనగాం సూర్య ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ లయన్ పప్పు వెంకట్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. పప్పు వెంకట్ రెడ్డి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన తర్వాత గ్రామంలో 50మందికి ఉచిత కంటి ఆపరేషన్‌తోపాటు, అన్న ప్రసాద వితరణ, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నల్ల యాదగిరి, ట్రెజరర్ బానోతు రవి నాయక్, లయన్స్ క్లబ్ స్టేషన్ ఘన్పూర్ ప్రెసిడెంట్ డాక్టర్ కర్నాకర్ రెడ్డి, జిల్లా జిఎంటి కోఆర్డినేటర్ లయన్ హరి కిషన్ రెడ్డి రెడ్డి, పాలకేంద్రం చైర్మన్ చల్ల రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ మడుపు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



సౌత్ జోన్ నేషనల్ క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున మండలంలోని మొట్లపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జిల్లా నుండి విజయవాడలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీలో పాల్గొని రెండో విజేతగా నిలిచిన గన్నారపు దివ్య, జన్నె సిద్దులను గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఈనెల 12, 13 తేదీలలో విజయవాడలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ జూనియర్ మహిళలు, పురుషుల జట్ల పోటీల్లో రాష్ట్ర జట్లు పాల్గొని రెండు కూడా ద్వితీయ స్థానం కైవసం చేసుకుని సిల్వర్ మెడల్ సాధించినట్టు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు నగదు పురస్కారాన్ని అందించి అభినందించారు. జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిడిఓ కష్ణవేణి, వైద్యాధికారులు, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, సర్పంచ్ నరహరి పద్మ వెంకట రెడ్డి, ఎంపీటీసీ నరహరి కల్పనా సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరసింహస్వామి, ఉప సర్పంచ్ సాకర్ మాన్ విష్ణు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



'నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం లోని మేడిగడ్డ- కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వల్ల నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కోరారు. గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన దీక్షలో ముంపు ప్రాంత రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోమహాదేవపూర్, కాటారం, మహాముత్తారం, పలిమెల మండలాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ అండగా ఉంటుంది'

నవతెలంగాణ- తాడ్వాయి



ఇటీవల మృతి చెందిన బీరెల్లి గ్రామ సర్పంచ్, మాజీ ఎంపీపీ, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జాజా చంద్రం మామ దాయ ముత్తయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎంపీపీ గొంది వాణిశ్రీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య అన్నారు. గురువారం మండల శ్రేణులతో కలిసి ముత్తయ్య కుటుంబాన్ని వారు పరామర్శించారు. మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, బండారి చంద్రయ్య ఎంపీటీసీ ఇరుస వడ్ల భవాని, సర్పంచులు పుల్లూరి గౌరమ్మ, నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీలు దానక నరసింహారావు, ముకిడి నరసయ్య, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశావాది, గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదెం కృష్ణప్రసాద్, జీసీసీ డైరెక్టర్ పులుసు పురుషోత్తం పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
వరంగల్, హనుమకొండ
మహబూబాబాద్
శుక్రవారం 20 జనవరి 2023

సాయిల్ సైన్స్‌లో నిహారికకు స్టేట్ ఫస్ట్ ర్యాంకు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని చెన్నారావుపేట గ్రామానికి చెందిన మండల శోభ మల్లయ్య కూతురు, మండల నిహారిక ఇటీవల సాయిల్ సైన్స్ విభాగంలో మొత్తం ఐదుగురు స్టేట్లో ఉండగా అందులో స్టేట్ మొదటి ర్యాంకు సాధించినట్లు నిహారిక తల్లిదండ్రులు, సంతోషం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్ టి ఏ, వారు ఆల్ ఇండియా లెవెల్ లో ఏఐసీఇ, జేఆర్ ఎఫ్, ఎస్ ఆర్ ఎఫ్, (పీహెచ్డీ) ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ కు కాండక్ట్ చేశారన్నారు. అందులో నిహారిక కు ఆల్ ఇండియాలో 141 వ ర్యాంకు, కేటగిరి ర్యాంకు ఓబీసీలో 46 ర్యాంకు సాధించడంతో , ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారు అర్థం చేసుకొని ఆడిటోరియంలో కౌన్సిలింగ్ కు కాంట్రాక్టు ఏర్పాటు చేయడంతో. అందులో మొదటి సీటు స్టేట్ ర్యాంకు వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారికి కతజ్ఞతలు తెలిపారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన పోతు వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా, ప్రభుత్వం నుండి రూ.48 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా, గురువారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి వెంకటయ్య కు చెక్కును అందజేశారు. సీఎం కేసీఆర్ ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేస్తూ ఆదుకుంటు న్నారని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు లు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచ్ శానం మంజుల పరమేశ్వర్, గ్రామ శాఖ అ ధ్యక్షుడు గండి రాజయ్య పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని గంగిరేణిగూడెం కాంగ్రెస్ నాయకులు పోతు రాజకుమార్ గురువారం బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డితో కలిసి ఎంపీపీ తిరుపతిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నాయకులు రామిశెట్టి లక్ష్మారెడ్డి, శానం పరమేశ్వర్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలను తొలగించాలి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట స్టేజి నుండి ప్రగతి సింగారం వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణంలో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని తెలంగాణ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు పూర్తి చేశారని ఆరోపించారు. కాంట్రాక్టరుకు అధికారులు, ప్రజాప్రతినిధులు అండదండలు ఉండడం వల్ల నాణ్యత ప్రమాణాలకు తిలోదాకాలు ఇచ్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి తట్ల రమేష్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ పురస్కారాలు



నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాల లో జీవిత బీమా సంస్థ ఆధ్వ ర్యంలో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ ప్రతిభ పురస్కారాలను పుర స్కరించుకొని ముఖ్యఅతిథిగా ఎల్ఐసి వరంగల్ డివిజన్ సీనియర్ మేనేజర్ థామస్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మురళీధర్, హెచ్ఎం కల్పన, డైరె క్టర్ శివప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావులు మాట్లాడుతూ ప్రతీవిద్యార్థి ఈ పోటీ ప్రపంచంలో తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పర చుకొని దానిని సాకారం చేసుకునే దిశగా ప్రయత్నించాలన్నారు.

యువకులు క్రీడా స్ఫూర్తిని నింపుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

యువకులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలు గుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని నింపుకోవాలని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్, సీనియర్ జర్నలిస్ట్ అంకేశ్వరపు ఐలయ్య, బిఎస్ఎస్ జిల్లాకార్యదర్శి మగ్గంసుమన్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇటీవల నిర్వహించిన అంబేద్కర్ ప్రీమియర్ లీగ్‌క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. గురువారం క్రీడా పోటీల ముగింపు శిబిరానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. మొదటి స్థానంలో నిలిచిన అంబేద్కర్ యువజన సంఘం జట్టు కి రూ.10వేలు, ట్రోఫీ అందజేశారు. రెండవబహుమతి శాయంపేటకు రింకు జట్టు కి రూ.6వేలు నగదు, ట్రోఫీనీ అందజేశారు. ప్లేయర్‌గా నాగుల కళ్యాణ్ (76 స్కోర్), బెస్ట్ బౌలర్ గా అంకెశ్వరపు భాను నాస్తిక్ (7 వికెట్స్), బెస్ట్ ఆల్ రౌండర్ గా గాజుల సాయి కిషిల్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్షులు నాలికె ప్రతాప్, సంఘం అధ్యక్షులు బొల్లెపల్లి ప్రసాద్, స్పోర్ట్స్ సెక్రటరీ వినయ్, తరుణ్,రాజశేఖర్, నరేష్, స్టాలిన్, వికాస్,సాయి తిలక్, గాంధీ, మనోజ్ కుమార్, పూలే యూత్ అధ్యక్షులు చెల్పూరి శ్రీకాంత్, రజిని పాల్గొన్నారు.

మిర్చి ఏరుతూ... కూలీల కష్టసుఖాలు తెలుసుకుంటూ

కూలీలతో మమేకమైన జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

మండుటెండలో మిర్చికళ్లంలో మిర్చి ఏరుతున్న కూ లీల ను ఆప్యాయంగా పలక రించి వారితో మమేకమై మి ర్చి ఏరు తూనే వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. రోజు కూలి గిట్టు బాటు ఎంత అవుతుందని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు వరం గల్ రూరల్ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి. శాయంపేట మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, సూర్య నాయక్ తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాలను గురువారం జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి ప్రారంభించి వెళ్తుండగా, గోరుకొత్తపల్లి మండలం నిజాంపల్లి గ్రామ శివారులో మండుటెండలో మిర్చి ఏరుతున్న కూలీలు ఆమె కంటపడగా వారి వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకొని మిర్చి ఏరుతూ వారితో మమేకమయ్యారు. రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

ప్రజా సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ సీపీఐఎం

జిల్లా నాయకుల శిక్షణా తరగతుల్లో కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలో పార్టీలు అన్నీ ఒక ఎత్తయితే సీపీఐఎం పార్టీ ఒకఎత్తు అని ప్రజా సమస్యలపై రాజకీయ విప్లవంతో పోరాడి సమస్యలను సాధించుకునేలా చేసిన పార్టీ ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని శ్రీరామ సురేందర్ భవన్‌లో గురువారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ వ్యవహరించిన జిల్లా క్యాడర్ క్లాసుల రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశంలో రెండు రకాల పార్టీలు ఉంటాయని ఒకటి విప్లవ రాజకీయ పార్టీ కాగా రెండవది బూర్జువా రాజకీయపార్టీలన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తూ దేశ అభివృద్ధికాంక్షిస్తూ సమాజాన్ని మార్చాలని పద్ధతితో విప్లవం రాజకీయం చేసే పార్టీ సీపీఎం కాగా స్వార్థంతో దోచుకొంటూ దేశాన్ని అధోగతి పాలు చేస్తూ ఆస్తులు పెంచుకుంటూ బూర్జువ రాజకీయ పార్టీలు ఉంటాయన్నారు. మనం కమ్యూనిస్టులం కాబట్టి విప్లవం కోరుకుంటూ ముందుకు పోతామని సైద్ధాంతికంగా సమస్య వచ్చి 1920 భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సుగా ఏర్పడిందన్నారు. భారత స్వాతంత్ర్యంలో కీలకపాత్ర పోషించడం జరిగిందని కొన్ని చీలికలు వచ్చి 1964లో సీపీఐగా మార్పు చెంది ఆర్థిక సామాజిక పరిస్థితిపై ప్రజల్లో చైతన్యాన్ని నింపి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల్లో మీద పోరాడేలా చేసిందన్నారు. ఈ ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ పేదలకు భూములు పంచకుండా, రైతుకూలీలకు అండగా ఉండకుండా బడా భూస్వాములకు వేలఎకరాలు దోచిపెడుతున్నారని విమర్శించారు. కేవలం పేదలపక్షాన పోరాడే ఏకైక పార్టీ సీపీఐఎం అని పార్టీసిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ మన దేశ వ్యవస్థ ఆర్థిక వ్యవస్థపై నడుస్తున్నాయని భూస్వామ్య వ్యవస్థలో కూలిదోపిడీ,కౌలు దోపిడి మహిళలకు తక్కువ వేతనాల దోపిడీ కుల వ్యవస్థ మూఢనమ్మకాలు అన్నిటిని పెంచి పోషించేలా ఉన్నాయని అన్నారు. దేశంలో కొద్దిమంది చేతుల్లో భూములు ఉన్నాయని గ్రామాలలో కూలీలకు కనీసం కూలి ఇవ్వడం లేదని మహిళలకు తక్కువ కూలి ఇవ్వడం వ్యాపారాలు అధికరణ ఉండడంతో ఆర్థికంగా మనము వెనుకబడిపోయామని అన్నారు. వేలాది ఎకరాల్లో భూస్వాములు ప్రజలపై పెత్తనాలు చేస్తూ కౌలుదారులు అప్పుల పా లు అయ్యేలా చేస్తున్నారని అన్నారు.

అలాగే రాజకీయ వ్యవస్థ వారసత్వ వ్యవస్థ గా మారిందని వీటన్నిటిపై సమాజాన్ని ఆర్థిక ఉత్పత్తి పునాదుల పరంపర మొదలై గుత్తేదారులు పెట్టుబడిదారులు భూస్వాముల చేతుల్లోకి అధికారం వెళ్లిందని పోలీసులు కోర్టులు కూడా అలాంటి వారి చేతుల్లోకి వెళ్లాయని మనందరం కలిసి మెలిసి పోరాడుతూ ప్రజల్లో చైతన్యం నింపాలని క్యాడర్కు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.బషీర్, యాదగిరి, రంగసాయిపేట ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతి నెలా ఇంధన సర్దుబాటు చార్జీలను పెంచుకోవచ్చని, ఈ పెంపుదలకు రెగ్యులరేటరీ కమిషన్ అనుమతులు అవసరం లేదని తెలుపుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిస్కంలు)లకు విద్యుత్ నియంత్రణ మండలి స్వేచ్ఛకల్పించడం పట్ల సీఐటీయూ హనుమకొండ జిల్లాకమిటీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నదని జిల్లా కార్యదర్శి రాగులరమేష్ అభ్యంతరం వ్యక్తం చేశా రు. విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపే ఈ ఆదేశాలను తీవ్రంగా ఖండిస్తూ, తక్షణమే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. 2018 నుండి 2022 వరకు రెగ్యులేటరీ కమిషన్ టారీఫ్ నిర్ణయించలేదు. డిస్కాంలుఎలాంటి టారీఫ్ ప్రతిపాదనలు ఇవ్వలేదు. ఈ నాలుగేళ్ల బాకీలు రు. 33వేల కోట్ల వసూళ్లకు 2022-23లో టారీఫ్ ప్రతిపాదనలో ఎలాంటి సూచనలు లేవు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుం డానే డిస్కాంలు గత సంవత్సరం డెవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపైభారాలు వేసి వేల కోట్ల రూపాయలను అక్రమంగా వసూలు చేసాయి.

డిస్కంలు అంతర్గత సామర్థ్యం పెంచుకోకుండా వినియోగదారులపై భారాలు వేస్తున్నాయి. నేటికీ డిస్ట్రిబ్యూషన్ నష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. చట్టప్రకారం బొగ్గు, గ్యాస్, నీరు తదితర ముడి సరుకుల ధరలు పెరిగినప్పుడు వాటికి అనుగుణంగా ఛార్జీలను పెంచాలని డిస్కాంలు దరఖాస్తులు పెట్టుకుంటే రెగ్యులేటరీ కమిషన్ బహిరంగ విచారణ జరిపి ముడిసరుకుల ధరలకనుగుణంగా ఛార్జీలను నిర్ణయించాలి. కానీ ముడిసరుకు ధరలు పెరుగుతున్నాయని డిస్కాంలు తప్పుడులెక్కలు చూపించి వినియోగదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఇది సరైందికాదు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు డిస్కాంలు 'ఫ్యూయల్ సర్ ఛార్జీలు' ఎప్పటికప్పుడు వసూలు చేసుకోవాలని గత నాలుగు రోజుల క్రితం విద్యుత్ నియంత్రణ మండలి

ప్రకటించడం అత్యంత దుర్మార్గం.2023 ఫిబ్రవరిలో విద్యుత్ ఛార్జీల పెంపుపై బహిరంగ విచారణ ఉన్నందున, జనవరి 30లోపు విద్యుత్ ఛార్జీల పెంపుపై డిస్కంల ప్రతిపాదనలపై అభ్యంతరాలను తెలియజేయాలని రెగ్యులేటరీ కమిషన్ ప్రకటించింది. అనేకమంది అభ్యంతరాలు కూడా తెలియజేస్తున్నారు. కాబట్టి ఫిబ్రవరిలో జరిగే బహిరంగ విచారణలో టారిఫ్‌లు నిర్ణయించే వరకు వినియోగదారుల నుండి ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరా దని, రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన అక్రమ ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకునివినియోగదారులపై భారాలు పడకుండా చూడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు.

భూ కబ్జాదారుల నియంత్రనకు ఏసీపీ స్థాయి అధికారిని నియమించాలి

కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు నాయిని



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భూకబ్జాదారుల ఆగడాలను నియంత్రించడానికి ఎసిపి స్థాయి ప్రత్యేక అధికారిని నియమించాలని హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి. రంగనాథ్‌ను కోరారు. గురువారం ఈ మేరకు వారిద్దరూ పోలీసు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో అధికార పార్టీ నాయకులు తమ అంగబలంతో, అర్ధబలంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి భూకబ్జాలు చేస్తున్నారన్నారు.

తాజాగా ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అనుచరుడు కార్పొరేటర్ వేముల శ్రీని వాస్ భూకబ్జా విషయం పత్రికల్లో చూశామని, ఇప్ప టికీ ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే ఈ భూకబ్జా దందా సాగుతుందని, రెవెన్యూ, పోలీసు అధికారులను అ డ్డం పెట్టుకొని తమను అ డిగే వారేలేరంటూ కార్పొ రేటర్ల ద్వారా భూదందాలు చేయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ భూకబ్జాదారుల నుండి బాధితులను రక్షించి వారికి న్యాయం చేయడానికి ఏసీపీ స్థాయి ప్రత్యేక అధికారిని ని ంచాలని కోరారు. ఈనెల 26వ తేదీ నుండి హన్మకొండ జిల్లాలో జరిగే హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు అనుమతినివ్వాలని రాజేందర్‌రెడ్డి కోరారు.

రాహుల్‌గాంధీ పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా దానికి కొనసాగింపుగా ఏఐసిసి హాత్ సే హాత్ జోడో యాత్రను దేశవ్యాప్తంగా చేపట్టాలని నిర్ణయించినట్లు ఇందులో భాగంగానే హన్మకొండ జిల్లాలో ఈనెల 26వ తేదీ నుండి డివిజన్‌లలో, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి, పాదయాత్రను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రకు అనుమతినివ్వాలని పోలీసు కమిషనర్‌ను కోరారు.

ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడుగా చందు నాయక్

నవతెలంగాణ-గూడూరు

లంబాడా హక్కుల పోరాటసమితి గూడూరు మండల అధ్యక్షునిగా చందునాయక్ నియమించినట్లు నియామక పత్రాన్ని అందజేసిన ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు భీమా నాయక్ లు గురువారం అందజేశారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎల్‌హెచ్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరినాయక్ ,భీమా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ మండలం గూడూరు మండలంలో ఉన్న పోడుభూముల సమస్యలను తీర్చిహక్కుపత్రాలు గిరిజనులకు ఇప్పించే విధంగా, ఏజెన్సీ చట్టాలు 1/70 యాక్ట్ పిసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బానోత్ చందూ మాట్లాడుతూనాపై ఎంతో నమ్మకంగా ఈ బాధ్యతలను అప్పగించినందుకు నా జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని నన్ను అధ్యక్షుడిగా ప్రకటించినందుకు ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షులు బెల్లయ్య నాయక్ , జాతీయ ప్రధాన కార్యదర్శి హరి నాయక్‌లు పాల్గొన్నారు.

పశువుల వైద్య శిబిరాలు ప్రారంభం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని సోమారంలో పశువైద్య శిబిరాన్ని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్‌తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా ఎద కురాని పశువులు, ఎన్నిసార్లు కట్టిన, క ట్టనిపశువుల, గర్భకోశ సమస్యలు ఉన్న పశువులు, చూడి ఉందా లేదా అనే సమస్యలకు వాటికి అనేక పరీక్షలు నిర్వహించి చికిత్సచేయడం, మందులు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపత్, లింగమూర్తి, పశువైద్యా ధికారి డాక్టర్ రాజశేఖర్, ఉపసర్పంచ్ ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిటీ పొలిమేరలో అక్రమ వెంచర్లు..!

'కూడా' అనుమతి ఉందంటూ వెంచర్ల వద్ద వెలుస్తున్న బోర్డులు

అధికధరలకు విక్రయిస్తున్న వెంచర్ నిర్వాహకులు

తెలియక మోసపోతున్న కొనుగోలుదారులు



నవతెలంగాణ-వరంగల్

సిటీ పొలిమేరలో వ్యవసాయ ఆధారిత భూములను వెంచర్లుగా చేస్తున్న క్రమంలో కొంతమంది అక్రమంగా కూడా లేఔట్ పర్మిషన్ ఉన్నదని బోర్డింగ్ లు పెట్టి కొనుగోలుదారులను ఆకర్షించే రీతిలో వెంచర్లను చేస్తూ అధిక లాభాలకు అమ్ముకునే ప్రయత్నంలో కొనుగోలు దారుల ను తప్పుడు సమాచారంతో ఎరవేస్తు కొనుగోలును కొనసాగిస్తున్నారు. సిటీకి దగ్గర పొలిమేరలో ఉన్న వరంగల్ జిల్లా గీసుగొండ మండలం పోతరాజు పల్లి, గొర్రెకుంట రహదారి ప్రక్కన ఇటీవల వెలసిన ఒక వెంచర్ కూడా పర్మిషన్ ఉన్నదంటూ ప్రకటనలు చేసుకుంటూ కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు. నిజానికి కూడా పరిమిషన్ లేకున్నా, ఉన్న దంటు కొనుగోలు దారులను మభ్యపెడుతూ అమ్ముకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. లేఅవుట్ అయిందను కొని కొనుగోలుదారులు అధిక డబ్బులు వెచ్చించవలసి వస్తుంది. అసలు లేఔట్ పర్మిషన్ అధికారులు ఇచ్చారా..? లేదా? వెంచర్ దారులు ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారా? అని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. వెంచర్‌దారులు ప్రభుత్వాధికారులతో కుమ్మక్కై ఇలాంటి తతంగం నడిపిస్తున్నారా లేక,అధికారులకు తెలవకుండా వ్యవహారం నడిపిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పర్మిషన్ లేకున్న పరిమిషన్ ఉన్నదంటూ వెంచర్ల ముందు వెంచర్ బోర్డులు పెట్టి బహిర్గతంగానే ఉంచుతున్నారు.

ఈ వ్యవహారం అధికారులకు తెలిసి చేస్తున్నారా లేక అధికారులకు తెలియకుండానే వెంచర్లు చేస్తున్నారనే సంశయం పలువురిలో ఉంది. ఈలాంటి విషయాలపై ఉన్నత అధికారులు దర్యాప్తు చేస్తేనే గాని నిజా నిజాలు బయటికి రావు అని పలువురు అనుకుంటున్నారు. కానీ అధికారులు చొరవ తీసుకొని ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసి వారిపై చర్యలు తీసుకుంటారా ? లేక అక్రమ వెంచర్లకు సహకరిస్తారా వేచి చూడాల్సిందే.

భవన నిర్మాణ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని ప్రదర్శన



నవతెలంగాణ-గార్ల

చాలిచాలని కూలీ రేట్లతో కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న భవననిర్మాణ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సుతారి కూలీ ధరలు పెంచాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) అధ్వర్యంలో చేపడుతున్న సమ్మెగురువారం రెండవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణ పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెరిగిన సిమెంట్, స్టీల్, ఇసుక ధరల కారణంగా భవన నిర్మాణ రంగంలో సుతారి మేస్త్రీ లు, కూలీలకు సరిపడా పని దొరకక పోవడం, చాలి చాలని కూలీ ధరలతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా సుతారి మేస్త్రి కూలీ రూ.900లు, కూలీలకు రూ.650లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రిలు బిక్షన్, రాజేష్, హమిన్, అక్బర్, మదార్, యాకుబ్, వి.సత్యం, రవి, వీరన్న, నాగరాజు, రఘు, ఉపేందర్, క్రాంతి, సుమ్మి, బుజ్జి, సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

అవయవదాత జయంతిని పురస్కరించుకుని అన్నదానం



నవతెలంగాణ-దంతాలపల్లి

హనుమకొండలోని బీసీ రెసిడెన్షియల్ కళాశాలలో కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశాత్తు గాయపడి మెదడులో రక్తం గడ్డకట్టి హైదరాబాదు లోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బ్రెయిన్‌డెడ్‌తో జీవన్‌దాన్ సంస్థకు ఏడు అవయవలను దానం చేసి, బతుకు ఆటలో ఓడి,అవయదాతగా మారి, తాను గెలిచి మరో ఏడుగురికి ప్రాణదాతగా నిలిచిన ఉడుగుల సంతోష్(17) జ్ఞాపకార్థంగా గురువారం అతని పుట్టినరోజు సందర్భంగా సంతోష్ కుటుంబ సభ్యులు, మిత్రబృందం దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలోఅమ్మ ఒడి ప్రేమ శరణాలయంలో కేక్‌చేసి పుట్టినరోజు సెలబ్రేషన్ జరుపుకొని,ప్రేమ శరణాలయంలోని వృద్ధులకు50 కేజీల బియ్యం, వివిధ రకాల పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మిత్రులతో పాటు కుడికాలు సంజీవరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అజాగ్రత్తగా వాహనం ఆపిన వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అజాగ్రత్తగా వాహనం ఆపిన వ్యక్తులపై చట్టరీత్యా కేసు నమోదు అయినట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోపగాని సాయిచరణ్ తన పల్సర్ బండిపై ఈనెల 15న సాయంత్రం నర్సంపేట తన అత్తారింటికి రాత్రి 10 గంటలకు బయలుదేరగా సమీపంలోని వైన్‌షాప్ దగ్గరఎర్టిగా వాహనం టిఎస్ 24 టి 96 59 అతివేగంతో రోడ్డు దింప కుండా అజాగ్రత్తతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో తీవ్ర రక్తస్రావమై గాయాల కావడంతో హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడి సోదరుడి గోపగాని నాగరాజ్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి జాగ్రత్తగా వాహనం ఆపిన వ్యక్తులపై కేసు నమోదైనట్లు ఎస్ఐ తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



శుక్రవారం 20 జనవరి 2023



డీసీసీబీ చైర్మన్‌కు ఎమ్మెల్యే అరూరి పరామర్శ



నవతెలంగాణ-ఐనవోలు

మల్లికార్జునస్వామి జాతరలో ప్రమాదవశాత్తు కాలికి గాయం అయ్యి విశ్రాంతి తీసుకుంటున్న ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావును ఐనవోలులోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, రాష్ట్ర రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్నలు పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

వేముల లక్ష్మికి ఎమ్మెల్యే నివాళి

కక్కిరాలపల్లిలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రసిడెంట్ వేముల నాగరాజు తల్లి వేముల లక్ష్మి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి ఎమ్మెల్యే రమేష్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జడ్పీ వైస్‌చైర్మన్ గజ్జల శ్రీరాములు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, రైతు బంధు సమితి అధ్యక్షుడు మజ్జిగ జయపాల్,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్, వర్ధన్నపేట నియోజకవర్గం అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు కొమురయ్య, సురేష్, మండల యూత్ అధ్యక్షులు మరుపట్ల నరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ మాయం

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగలు పడి హుండీమాయం చేసినట్లుగా స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి తెలిపారు. వివరాల్లోకి వెళితే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పూజారి గుడి లోపల హుండీ కనిపించడం లేదని చైర్మన్‌కి సమాచారం అందించారు. వెంటనే ఆయన ఆలయానికి చేరుకుని పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. ఆలయంలోని హుండీ గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లి గుడికి దగ్గరలో గల చెరువు కట్టపై పడేసి దాని తాళం పగలగొట్టి ఖాళీ హుండీ ఉందని,దానిలో సుమారు రూ.5వేలు రూపాయలు ఉండవచ్చని, దొంగిలించిన వారిపై చట్ట రీత్య చర్య తీసుకోవాలని గుడి చైర్మన్ కర్ర కష్టా రెడ్డి పిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మండలంలో కంటి వెలుగు కార్యక్రమాల షెడ్యూల్

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాల వైద్య శిబిరాల షెడ్యూల్‌ను ముల్కనూరు పిహెచ్‌సి వైద్య అధికారి అవినాష్ గురువారం విడుదల చేశారు. పంచాయితీల వారిగా గార్లలో ఈ నెల 19 నుండి 23 వరకు, ముల్కనూరులో 24 నుండి ఫిబ్రవరి 7 వరకు,పెద్ద కిష్టాపురం 8-9 వరకు, రాంపురం 10-15 వరకు,మర్రిగూడెం 16 నుండి మార్చి 2 వరకు, బుద్దారం 3 నుండి 10వ వరకు,పోచారం 13 నుండి 23వ తేదీ వరకు, గోపాలపురం 24 నుండి 31 వరకు, ఏప్రిల్ 3 నుండి 11 వరకు, సీతంపేట 12 నుండి 25 వరకు,శేరిపురం 26 నుండి మే 2వ తేదీ వరకు, బిఆర్ ఎస్ తండా 3 నుండి 4 వరకు,చిన్న బంజార 5 నుండి 8 వరకు,చిన్న కిష్టాపురం 9 నుండి 11 వరకు, పినిరెడ్డిగూడెం 12 నుండి 15 వరకు, మద్దివంచ 16 నుండి 19 వరకు,కోట్యానాయక్ తండా 22 నుండి 24 వరకు,రాజు తండ 25 నుండి 29 వరకు,పుల్లూరు 30 నుండి జూన్ 8 వరకు,సత్యనారాయణ పురం 9 నుండి 14 వ తేదీ వరకు కంటి వెలుగు శిబిరాలను నిర్వహించనున్న నట్లు తెలిపారు. ఈ కంటి వెలుగు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సేవాలాల్ జయంతి సెలవు దినం ప్రకటించాలి



నవతెలంగాణ-బయ్యారం

సేవాలాల్ జయంతి రోజున ప్రభుత్వము సెలవుదినంగా ప్రకటించాలని లంబాడీ ఐక్య వేదిక లైవ్‌సంఘు మండల అధ్యక్షులు జర్పుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15 వ తారీఖున జరిగే శ్రీ సంత్ సెవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గుగులోత్ మంగిలాల్, గౌరవ సలహాదారులు ఆంగోత్ శ్రీకాంత్, దరావత్ నాగు, ఇస్లావత్ రాజెందర్, మంగిలాల్, క్రిష్ణ, వెంకన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుధారాణి కుటుంబ పరామర్శ

మండల పరిధిలోని కోటగడ్డ బీఆర్ఎస్ నాయకులు తెల్లం సీతారాములు కుమార్తె, చర్లపల్లి గ్రామం కారం వెంకన్న కోడలు కారం సుధారాణి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో గురువారం జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ చర్లపల్లిలోని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నాయకులు జర్పుల శ్రీనివాస్, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వివరాలు వెల్లడించిన ఎంపీడీవో

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని తొలిరోజు ఆత్మకూర్,పెద్దాపూర్ పరిధిలోని వివరాలను గురువారం ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఎంపీడీవో తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్‌లో 224 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 43 మందికి కళ్ళజోడులుఅందించి మరో 46 మందికి ఆర్డర్ చేసినట్టు తెలిపారు. మొత్తం 231 మందికి మందులు పంపిని చేయగా ముగ్గురికి సర్జరీ చేయవలసి ఉంటుందని తెలిపారు.పెద్దాపూర్ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో 150 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 25 మందికి కళ్ళజోడులు అందించి మరో 12 మందికి ఆర్డర్ చేసినట్టు తెలిపారు.మొత్తం 140 మందికి మందులు పంపిణి చేయగా 12 మందికి సర్జరీ చేయవలసి ఉంటుందని తెలిపారు.

మాజీ జెడ్పీటీసీకి ఎమ్మెల్యే ఈటెల పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి దేవు సాంబయ్య గారి తల్లి లక్ష్మి ఆరోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్య పాల్ రెడ్డి, కోటంచ ఎంపిటిసి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీం దర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు ఎర్ర రాకేష్ రెడ్డి, ఉప్పు రాసు , మేకల సుమన్, సత్యనారాయణ, విజయ్, చంద్రమౌళి, భాస్కర్ రెడ్డి, పైడి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఏటా పెరుగుతున్న ఆదరణ... కృషి ఉంటే ఏదైనా సాధ్యమే

14 ఏళ్లుగా షటిల్ టోర్నీ నిర్వహణ అభినందనీయం : డోర్నకల్ ఎమ్మెల్యే డి.రెడ్యానాయక్





నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ ఏర్పడ్డాకా మారు మూల పట్టణాలకు సైతం బారాసా ప్రభుత్వం సముచిత ప్రాదాన్యతను ఇస్తుందని, అందుకు ఈ ఆటిటోరియం, బ్యాట్ మింటన్ క్లబ్ ఉదాహరణ.. 14 ఏళ్లుగా జరుగుతున్న ఈ రాష్టాల స్థాయి షటిల్ టోర్నీకి ఏటికేడాది ఆదరణ పెరుగుతుందని, అందుకోసంమే రూ.3కోట్లు వెచ్చించి ఇంతటినిర్మాణం అందుకు తగ్గట్టు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్‌రావు టోర్నీ నిర్వహణ అభినందనీయమని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఆడిటోరియంలో జరుగుతున్న తెలుగు రాష్టాల స్థాయి షటిల్ టోర్నమెంట్ను జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డోర్నకల్ యువనేత డీఎస్ రవిచంద్రతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివద్దిలో భాగంగా నిర్మించిన ఈ ఆడిటోరియం నేడు ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ఇతర రాష్టాల క్రీడాకారులకు ఆతిధ్యం ఇవ్వడమే కాకుండా మన ప్రాంతంలోని గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ టోర్నీ ఎంతగానో దోహదపడుతుందన్నారు. శారీరక దారుడ్యానికి మానసిక వికాసానికి షటిల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతిఒక్కరు షటిల్ ఆటను తమ దైనందిన జీవితాల్లో ఓ భాగంగా చేసుకోవాలన్నారు. ఇక సొంతఖర్చులతో ఇంత పెద్ద టోర్నీని నిర్వహించటం అభినందనీయమని, కరోన కాలంలో తప్ప మిగతా అన్ని సంవత్సరాలు మొదలు పెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు టోర్నీ నిర్వహిస్తున్నందుకు నవీన్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

చిన్న పట్టణం పెద్ద కట్టడం : కలెక్టర్ అభినవ్ అభిలాష

మారు మూల పట్టణం, కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీ ఇంత త్వరగా ఇంత పెద్ద ఆడిటోరియం నిర్మించుకోవటం చాలా సంతోషంగా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ అభినవ్ అభిలాష అన్నారు. తన కింద ఉన్న మానుకోట, తొర్రుర్, డోర్నకల్, మరిపెడ మునిసిపాలిటీల్లోనే అత్యంత వేగంగా మానుకోట తర్వాత మరిపెడ శరవేగంగా అభివద్ది చెందుతుందన్నారు. ఈ షటిల్ టోర్నీతో మరిపెడ పట్టణం గురించి రెండు తెలుగు రాష్టాలకు తెలియటం, అందులోనూ ఇంత మంచి కట్టడం నిర్మించుకోవటంతో పలువురు అభినందిస్తున్నారన్నారు. క్రీడాకారులకు, క్రీడలకు ఇంత మంచి సౌకర్యాలు కల్పిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నవీన్ రావుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకాలు శక్తివంచన లేకుండా కషి చేస్తూ తమకు వచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరుకోవలని ఆకాంక్షించారు.

చెట్టు నుంచి ఆడిటోరియానికి కృషి : రవి చంద్ర

సుమారు 14ఏళ్ల క్రితం అప్పటి ఎంపీపీ గుగులోత్ వెంకన్న ఆధ్వర్యంలో షటిల్‌పై మక్కువతో గుడిపూడి నవీన్ రావు ఎంపీపీ కార్యాయలంలో ఓ షటిల్ కోర్టు ఏర్పాటుచేసి అందులో టోర్నీలు నిర్వహించారని, నేడు డోర్నకల్ ప్రియతమ నేత రెడ్యానాయక్ చొరవతో ఇంతటి బ్యాట్‌మింటన్ క్లబ్ ఏర్పాటు చేసుకోవటం ఆనందంగా ఉందని డోర్నకల్ యువనేత రవిచంద్ర అన్నారు. ఫలితంగా మరిపెడ పట్టణానికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని, నూతనంగా ఏర్పడినా అభివద్దిలో దూసుకెళ్తుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభకు పదును పెట్టాలన్నారు. టోర్నీలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ అభినవ్ అభిలాష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు, డోర్నకల్ యువనేత రవిచంద్ర, కుడితి మహేందర్ రెడ్డి షటిల్ ఆడారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు రామడుగు అచ్చుతరావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, పీఎసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, మునిసిపల్ చైర్మెన్ గుగులోత్ సింధూర రవినాయక్, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, గిరిపురం పీవీఎస్ శాస్త్రి, మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో పూర్ణచందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బారాసా నాయకుడు చందు, పట్టణ ఉపాధ్యక్షుడు అంబటి వెంకట్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి బద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, హతిరాం, పరశురాములు, గందసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసల్య గణేష్, కో ఆప్షన్లు ఉప్పల నాగేశ్వర్ రావు, మక్బూద్, ఖైరున్ హుస్సేన్, శ్రీలతా లక్ష్మీనారాయణ, బారాసా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేయాలి : ఏఐపీకేఎంఎస్



నవ తెలంగాణ-నెల్లికుదురు

దేశవ్యాప్తంగా 14 కోట్ల పైగా ఉన్న వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి అమలకు పూనుకోవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపికేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంజంపల్లి వీరన్న జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాలపై డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని గురువారం తహసిల్దార్ యోగేశ్వరరావుకు ప్రతినిధి బృందంగా వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని వారికిఒక వేతన చట్టంనేటికీ లేదని ఆవేదన వ్యక్తం చెందారు. 1948 మార్చి 15న కనీస వేతనాలు చట్టం చేసిన నేటికీ సంపూర్ణంగా అమలుకు నోచుకోలేదంటే వ్యవసాయ కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ మిగులు భూములు దేవాదాయ ధర్మాదాయ భూదానోద్యమ భూములను పంచాలని గ్రామాలలో వ్యవసాయ కార్మికుల పేర్లు నమోదు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హులైన వ్యవసాయ కార్మికుల కు ఇళ్ల స్థలాలుడబుల్ బెడ్రూమ్స్ ఇంటి నిర్మాణానికి అవసరమైన డబ్బు లు సహాయాన్ని ప్రభుత్వమే చేయాలన్నారు. అదేవిధంగా వారందరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ జీవితబీమా సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు. జనవరి 17 నుంచి 24 వరకు మండల డివిజన్‌జిల్లా కేంద్రాలలో ఆందోళన నిర్వహించాలని రాష్ట్ర జిల్లా కౌన్సిల్ పిలుపులో భాగంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 40 రోజులు కూడా కూలీలకు పని ఇవ్వటం లేదని అన్నారు. సరైన వేతనం చెల్లించక కార్డుల ఏరువేత కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్ర ప్రభుత్వం క్రమంగా ఈ పథకాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుగు అనిల్ తో పాటు వెంకన్న ఐలయ్య రాజు బీమా తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలి : టీవీకేఎస్



నవతెలంగాణ-ధర్మసాగర్

అర్హులైన నిరుపేదలకు పట్టాలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిలుక రాఘవులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తాసిల్దార్ కార్యాలయం ముందు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేదలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్‌ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి,ఎన్నికైన తరువాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడు నివేష స్థలం ఉన్న పేదలకు మూడు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టుకోవాలని చెబుతున్నారని రూ.3లక్షలతో పేదలు ఏ విధంగా ఇల్లు నిర్మించుకుంటారని ప్రశ్నించారు. కనీసం ఐదు లక్షల అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు మద్దతు తెలుపుతూ మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు అనంతరం స్థానిక తహసిల్దార్ మర్కాల రజని గారికి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందించారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాలను కలెక్టర్ దష్టికి తీసుకుపోతామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు అంబాల స్వరూప ,ఈర్ల సురేందర్, సతీష్, ఆరూరి భాగ్య, వెంకటయ్య,సరోజన,అంబాల మమత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో పర్యావరణ, భూసార పరిరక్షణ

జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

చిరుధాన్యాల సాగును సేంద్రీయ పద్ధతిలో చేపట్టడంతో పర్యావరణ పరిరక్షణ, భూసార పరిరక్షణ గావించబడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాళ్ అన్నారు. మండలంలోని రెడ్లవాడలో గురువారం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరము 2023 కార్యక్రమంను సర్పంచ్ శ్రీలత ప్రసాద్‌తో కలిసి డిఏఓ కార్యక్రమంనుర్యాలితో ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో రైతులతో జరిగిన సమావేశంలో చిరుధాన్యాల సాగు, దిగుబడి, విత్తన రకాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు ముఖ్యంగా జొన్నలు, కొర్రలు, సామలు, రాగులు, సజ్జలు, అరికెలు, అండ్రుకొర్రలు, ఉదలు, వరిగులు విరివిగా సాగు చేసుకోవచ్చున్నారు. 70-120 రోజుల మధ్య పంటకాలం ఉంటుందని దీంతో త్వరగా రైతుకు ఆదాయం వస్తుందన్నారు. ఈ పంటలు, బీడు భూములు, పనికిరాని ఖాళీగా ఉన్న నేలలో కూడా సాగు చేసుకోవచ్చని, చిరుధాన్యాల్లో ఐరన్, జింక్, పాస్పరస్, పోషకాలు, పిండి పదార్థాలు, పీచు పదార్థాలు ఆహార ధానాల్లో కంటే ఎక్కువ ఉంటాయన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తీసుకోవడం ద్వారా చక్కెర అదుపులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రావుల శ్రీలతప్రసాద్, కేవికే మామునూర్ శాస్త్రవేత్త రాజు, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఎంపిటిసి మాలోతు రవి, కన్సల్టెంట్ సారంగపాణి, ఉపసర్పంచ్ బర్ల వీరభద్రయ్య, ఏఈవోలు రాజీవ్ లోచన్, రైతులు పాల్గొన్నారు.

రాగన్నగూడెం గ్రామాన్ని సందర్శించిన విదేశీయులు

జిపి వర్మి కంపోస్ట్ తయారీపై విదేశీయుల అభినందన

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని రాగన్నగూడెం గ్రామపంచాయతీని 14 దేశాలకు సంబంధించిన విదేశీయులు గురువారం సందర్శించారు. గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ రెంటాల గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విదేశీయులు రైతులతో మాట్లాడి సేంద్రియ వ్యవసాయ విధానంపై రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. తదుపరి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. గ్రామపంచాయతీ డంపింగ్ యార్డులో తయారు చేస్తున్న వర్మి కంపోస్ట్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్పంచ్ గోవర్ధన్ రెడ్డికి అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణాభివద్ధి, గ్రామపంచాయతీ రాజ్ సంస్థ కోఆర్డినేటర్ ప్రదీప్ రెడ్డి, బాలవికాసం ప్రతినిధులు ప్రిన్సిస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మహేష్, రైతులు సరికొండ కష్టారెడ్డి, కంది కుమార్, ఆకుల రాములు, పోగుల కొండ ఎల్లమ్మ, సరికొండ రాజు, పరిపాటి సుధాకర్ రెడ్డి, కంది శీను, లక్కం కిరణ్ కుమార్, పోగులకొండ మల్లయ్య, మల్కయ్య యాకయ్య, స్వరూప, కంది మల్లయ్య, కుంభం రత్నాకర్ రెడ్డి, బాలగోని బిక్షపతి, పెద్ద బిక్షపతి, చింతరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆకుల నారాయణ, కొలువు శ్రీను, రజిని, పద్మజ, యాకుబ్ రెడ్డి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



బీటీరోడ్డు నిర్మాణానికి రూ.9.60 కోట్లు మంజూరు

నవతెలంగాణ-దంతాలపల్లి

పడమటి గూడెం స్టేజ్ నుంచి వయా గున్నేపల్లి, కుమ్మరి కుంట్ల, గ్రామం బస్‌స్టేషన్ వరకు ఆరు కిలోమీటర్ల కు గాను 9 తొమ్మిది కోట్ల 60 లక్షల రూపాయలు ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మతులకి రెడ్యానాయక్ సహకారంతో మంజూరు అయినట్లు ఎంపీపీ ఉమా మల్లారెడ్డి తెలిపారు. మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం ఆయంలో సాంక్షన్ అయిన పనులు జరగ లేదు ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ చొరవతో మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. పడమటి గూడెం, గున్నపల్లి, కుమ్మరి కుంట్ల ఆయా గ్రామాల తో పాటు మండల లోని ప్రజలకు, రైతులకు ఈ రోడ్డు ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, రైతన్న సమితి మండల కోఆర్డినేటర్ వల్లద్రి మల్లారెడ్డి, ఎంపీటీసీ కడుదుల రాధిక, మధు, తదితరులు పాల్గొన్నారు.

గాజులగట్టు సర్పంచ్‌గా సంగిపు అరుణ

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండలంలో గాజులగట్టు గ్రామ సర్పంచ్ గా సంగిపు అరుణ, ఉప సర్పంచ్ గా జనగం కోమలను వార్డు సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇటీవల పలు ఆరోపణలు నేపథ్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ లను ప్రభుత్వం సస్పెండ్ చేయగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య పలు చేర్పుల అనంతరం కాంగ్రెస్ వ్యాత్మకంగా చేసిన ప్రయత్నంలోఎట్టకేలకు మంగళవారం సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ కైవసం చేసుకుంది దీంతో కాంగ్రెస్ మండల నాయకత్వం సంబరాలు చేసుకుని మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి ,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా ,సీనియర్ నాయకులు కంకటి ఉప్పలయ్య, మండల నాయకులు ఎండి రసూల్, శివరాత్రి సంపత్ ,తండయాకాంబరం, పడమటి తండా సర్పంచబాలు నాయక్ ,మండల నాయకులు కామ గాని చంద్రమౌళి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలికట్ల వెంకన్న ,మండల నాయకులు ధరం సోత్ బాలునాయక్ సస్పెండ్ అయిన సర్పంచ్ పడిగే వసంత, వార్డు సభ్యులు గుర్రం సుదర్శన్ ,భానోత్ విజయ బాల్య నాయక్, ధరంషత్ శాంతమ్మ , వీరయ్య సంజయ్‌నాయక్,సుభాష్, వెంకన్న, మహేందర్, నాయకులు ప్రజలు పాల్గొన్నారు

డాక్టర్ దూడ నరేష్‌కు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

మహబూబాద్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని బీరన్న దేవాలయం వద్ద క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ దూడే నరేష్ కురుమ తో పాటు కుంచ ప్రభాకర్లను శాలువలతో సత్కరించారు ఈ సందర్భంగా కురుమ సంఘంజిల్లా అధ్యక్షులు చీర అశోక్ మాట్లాడుతూ కురుమలు విద్యాపరంగా ఉద్యోగ పరంగా మరియు రాజకీయంగా ముందుండాలని కురుమలు ఐక్యమత్యంతో ఉండాలని మా కురుమలకు గతంలో ఉన్నటువంటి ఎస్ఎన్టి సర్టిఫికెట్ను ప్రభుత్వ మళ్ళీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు

వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన గ్రామ సర్పంచ్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మర్రిమిట్ట గ్రామ సర్పంచ్ మాలోత్ సునీత బావు సింగ్ వ్యవ సాయ పనుల్లో నిమగ్నమయ్యారు ఉదయం గ్రామంలోని గ్రామ వార్డుల్లో గ్రామ సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తూ అనంతరం రోజువారీగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు గురువారం మిర్చితోటకు మందు పిచికారి చేస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవుతూ కనబడ్డారు అందరికీ ఆదర్శంగా నిలిచారు.

ఐదవ షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలి



నవతెలంగాణ-కొత్తగూడ

భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ను ఖచ్చితంగా అమలు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈనెల 29న మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఆదివాసి సింహ గర్జన తుడుం దెబ్బ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయావరణలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో 1/70, పెసా చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఏజెన్సీలోకి అక్రమంగా వలస వచ్చిన గిరిజనేతరులను, వారి గుర్తింపు కార్డులను మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.జీఓ నెంబర్ 3 ని పునరుద్ధరించి 29 ప్రభుత్వ శాఖలలో ఉన్న జీవలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కతిక కార్యదర్శి ఆగబోయిన రవి, ఆదివాసీ ఉద్యోగుల సంఘం సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు వాసం కుమార స్వామి, సిద్ధబోయిన బిక్షం, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు,ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, జిల్లాసాంస్కతిక కార్యదర్శి అలెం జంపయ్య, సిద్దబోయిన జీవన్, లక్ష్మి నారాయణ, వజ్జ రవి, వెంకటరత్నం, ఈసం వెంకన్న, ధనసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-కాజీపేట

ఆటో డ్రైవర్లు రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకష్ణ అన్నారు. కాజీపేట ఆటో యూనియన్స్ కార్మికులతో ట్రాఫిక్ అవగాహణ కార్యక్రమము కాజీపేట ట్రాఫిక్ ఇనస్పెక్టర్ రామకష్ణ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వాహనాలను రోడ్లపై నిలపరాదు, ఫ్రీ లెఫ్ట్ లో ములమలుపుల వద్ద ఆటోలు ఆపి ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగించరదని, ప్రతీ ఆటో డ్రైవర్ యూనిఫాం ధరించి, లైసెన్స్, ఆటో సంబందించిన పత్రాలు కలిగివుండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమన్నారు. ఆటోలకు కేటేంచిన అడ్డలలో మాత్రమే సీరియల్గా నిలపాలని,కాజీపేట నుండి కడిపికోండ వైపు నడు చు ఆటోలకు కాజీపేట మసీదు ముందు అడ్డ కేటాయించడం జరిగిందీ, ప్రస్తుతం 8 ఆటోలను ఆర్టిఏ కు చెక్ రేపోట్ పంపడం జరిగిందన్నారు. అవగాహనా సద స్సు కార్యక్రమంలో 80 మంది కాజీపేట, కడిపికొండ, దర్మసాగర్, సోమిడి, మడికొండ, భట్టుపల్లీ, ఆటో యూనియన్స్ కార్మికులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని పత్తి నాయక్ తండలో నెహ్రూ యు వ కేంద్రీయ ఆధ్వర్యంలో గురువారం సర్పంచ్ జాటోత్ స్వామినాయక్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు నవోద య ఎంట్రన్స్ ఎగ్జామ్ కోసం ఉచితం మెటీరియల్ అందజేశారు. అనంతరం స్వామినాయక్ మాట్లాడుతూ, పేద విద్యార్థుల భవిష్యత్తు కొరకు దాతలు సహాయ సహకారాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రా మ పెద్దలు జాటోత్ రవీందర్, బిక్షపతి,శంకర్, హచ్య భాస్కర్ (బ్యాంక్ మేనేజర్) నెహ్రూ యువ కేంద్రీయ వాలంటరీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.





ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి ఎర్రబెల్లి






నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రతిఒక్కరికి కంటిపరీక్షలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని నాంచారి మడూరులో కంటివెలుగు శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు కోరిన చోట కంటి వెలుగు శిబిరాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అవసరమైన కళ్లద్దాలను ఏఎన్ఎంలు ఇంటికే తెచ్చి ఇస్తారని చెప్పారు. కంటివెలుగు రెండో విడుత ప్రారంభోత్సవం సందర్భంగా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన పథకాలను ప్రశంసించారన్నారు. తెలంగాణలో ప్రతిపథకం దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నాయని చెప్పారు. మన పథకాలను అనేక రాష్ట్రాలు, కేంద్రం అనుసరిస్తున్నాయని చెప్పారు. కంటివెలుగును పంజాబ్, ఢిల్లీలో అమలు చేస్తామనడం తెలంగాణకు గర్వకారణమని వెల్లడించారు. నేటి నుంచి రెండోవిడుత కంటివెలుగు ప్రారంభమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16,533 కేంద్రాల్లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం 1500 బృందాలను ఏర్పాటు చేశామని, ఒక్కో టీమ్‌లో 8 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. వందరోజుల్లో కోటిన్నర మందికి పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని వెల్లడించారు. అవసరమైనవారికి కళ్లద్దాలు, మందులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ,జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఆర్డీవో రమేష్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి యాకయ్య, ఎంపీటీసీ కుంభం సుకన్య రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో గుండాల మురళీధర్, వైద్యాధికారి మీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : రాష్ట్రంలో అంధత్వ నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పి హెచ్ సి సబ్ సెంటర్ నందు కంటి వెలుగు కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్ష చేయించుకున్న చైర్మన్ మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటికి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని, కంటి చూపును నిర్లక్ష్యం చేస్తున్న వారిని చైతన్య పరచాలని అన్నారు.బాధితులకు పరీక్షలు అనంతరం అక్కడే కళ్ళజోడును అందించడమే కాకుండా అవసరమయ్యే వారికి ఆపరేషన్లు కూడా సిఫార్సు చేసి వాటిని కూడా సంబంధిత ఆసుపత్రిలో చేయించాలని అధికారులకు సూచించారు. ఒకటో వార్డు సంబంధించిన ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరములు పైబడిన వారు ఆధార్ కార్డుతో సబ్ సెంటర్ నందు కంటి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మీరజ్, డాక్టర్ జ్వలిత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తుంఠం రోజా, సంగీత రవి, పేర్ల యమున జంప, నర్మ్యాటి గజానంద్, చకి లెల అలివేలు, దొంగరి రేవతి శంకర్, గూగులోత్ శంకర్, కోలుపుల శంకర్, బిజ్జాల మాధవి అనిల్, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల పరిధిలోని బాలాజీపేట గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను గురువారం జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ...కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచ్ వాంకుడోత్ జగన్, ఎంపిటిసి జరుపుల కవిత - శ్రీనివాస్, మండల సర్పంచుల సంఘం అద్యక్షులు పోలెబోయిన వేంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ తంగెళ్లపల్లి వీరభద్రం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, నాయకులు గిరి, బానోత్ మంత్రియ, ఎంపిడిఓ బి.వి చలపతి రావు, తహసిల్దార్ రమేష్, డాక్టర్ డి.సాగర్, సి హెచ్ ఓ చందు, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుధారాణి కుటుంబ పరామర్శ

మండల పరిధిలోని కోటగడ్డ బీఆర్ఎస్ నాయకులు తెల్లం సీతారాములు కుమార్తె, చర్లపల్లి గ్రామం కారం వెంకన్న కోడలు కారం సుధారాణి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో గురువారం జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ చర్లపల్లిలోని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నాయకులు జర్పుల శ్రీనివాస్, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉప ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షలు అనంతరం అవసరమైన మేరకు మందులు, కంటి అద్దాలు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కంటి వెలుగును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహస్వామి, ఎంపీడీవో శ్యాంసుందర్, పీహెచ్ఎస్సి మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్, ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్, ఎంపీఓ యాకయ్య, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

కొత్తగూడ : కంటి వెలుగు కార్యక్రమానికి విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా చూసుకోవాలని తహసీల్దార్ చందా నరేష్ వైద్యాధికారులకు తగు సూచనలు చేశారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బానోతు విజయ రూప్ సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు ను ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్,కంటి వెలుగు ఆప్తాలమిస్ట్ డాక్టర్ శ్యాంసుందర్, ఎంపీడీవో భారతి, ఎంపీఓ సత్యనారాయణ,ఏఓ జక్కుల ఉదయ్, కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి, ఏపీవో భీమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రత్యేకాధికారి ఎస్డీ ఖుర్షీద్ అన్నారు. గురువారం మండలంలోని అవతాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ సలిదండి మంజుల, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దష్టిలోపాన్ని దూరం చేయడానికే కంటి వెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వమే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తుందన్నారు. కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక్కరికి నాణ్యమైన సేవలందేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శారీరక అవయవాలన్నింటిలో అతి ప్రధానమైన కంటి చూపును కోల్పోతే ఎదురయ్యే ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. ఏ.ఎన్.ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాల్లో నేత్ర పరీక్షలు నిర్వహించుకునేలా చొరవ చూపాలన్నారు. అన్ని వర్గాల వారు భాగస్వాములై కంటి వెలుగును విజయవంతం చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్, ఎంపీఓ సత్యనారాయణ, వైద్యులు మానస, ఝాన్సీ, బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం సుధీర్, సుధాకర్, రాజు, రైతు కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, అధ్యక్షుడు పాలుకొండ కష్ణమూర్తి, లింగాల రమేష్, యూనిట్ ఆఫీసర్ యాకయ్య, హెల్త్ సూపర్వైజర్ అనంతలక్ష్మి, ఏఎన్ఎంలు జ్యోత్స్న, సుంకరి ఈశ్వరి, పంచాయతీ కార్యదర్శ తాజుద్దీన్, బొల్లంకొండ సోమనర్సయ్య, యాకయ్య, మురళి పాల్గొన్నారు.

గంగారం : ఏజెన్సీ మండలంలోని కామారంలో ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు కంటి వెలుగు కార్యక్రని ప్రారంభించి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సువర్ణపాక సరోజనజగ్గారావు ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిల ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఈసం రమ సురేష్, ఎంపీడీఓ పులి వెంకటేశ్వర్లు కామారం సర్పంచ్ ఈసం కాంతారావు, మండల స్పెషల్ ఆఫీసర్ బాలరాజు ,గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, వైద్య సిబ్బంది తదిరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గార్ల : రాష్ట్రంలోని ప్రజలకు కంటే చూపు ను మెరుగు పరచడానికి సియం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెకండ్ విడత కంటి వెలుగు వైద్య శిబిరాల ద్వారా చికిత్స అందించి అంధత్వ రహిత తెలంగాణ గా తీర్చి దిద్దడమే ప్రభుత్వం లక్ష్యం అని ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ లు అన్నారు. స్దానిక బాలుర ఉన్నత పాఠశాల నూతన భవనంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటే చూపు సమస్యలతో బాధ పడవ వద్దనే దఢ సంకల్పంతో సియం కేసీఆర్ కంటి వెలుగు పథకానికి శ్రీకారం చూట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్ష లు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కండ్ల అద్దాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బానోత్ వెంకన్న, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి,ఎంపిడివో రవీందర్, వైద్య అధికారులు అవినాష్,తిరుపతి, సూపర్ వైజర్ లు,ఎ ఎన్ యంలు,ఆశలు తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

మండల కేంద్రం ప్రభుత్వ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్,జిల్లా ప్రోగ్రాం అధికారి సుధీర్ రెడ్డి లు పర్యవేక్షించి వైద్యులు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు.కంటి వెలుగు కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

తొర్రూర్ రూరల్ : మండలంలోని అమ్మపురం, నాంచారి మడూర్, గుడిబండ తండా గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటికి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని కంటి చూపును నిర్లక్ష్యం చేస్తున్న వారికి చైతన్య పరచాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన నుండి పుట్టింది కంటి వెలుగు అన్నారు. బాధితులకు పరీక్షలు అనంతరం అక్కడే కళ్ళజోడును అందించడమే కాకుండా అవసరమయ్యే వారికి ఆపరేషన్లు కూడా సిఫార్సు చేసి వాటిని కూడా సంబంధిత ఆసుపత్రిలో చేయించాలని అధికారులకు సూచించారు, ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరములు పైబడిన వారు ఆధార్ కార్డుతో సబ్ సెంటర్ నందు కంటి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, సర్పంచులు కడెం యాకయ్య, లకావత్ శోభన యాకూబ్ నాయక్, గుంటుక యాదలక్ష్మి యాకయ్య ఎంపీటీసీలు ఉప్పలయ్య, కుంభం సుకన్య. వైద్యాధికారులు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మురళీధర్, ఆశాలు అంగన్వాడీ .కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకష్ణ తాసిల్దార్ యోగేశ్వరరావు ఎంపిడివో శేషాద్రి తెలిపారు మండల కేంద్రం సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి రాజుల కొత్తపల్లి సర్పంచ్ తూల సంధ్యారాణి సీఎం పెద్దతండ సర్పంచ్ రాజు లతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలకు కంటి చూపులు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఈ కంటి వెలుగులో వచ్చే డాక్టర్కు చూపించి పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు వారికి కంటి పరీక్షలో ఏమైనా అవసరం ఉంటే అవసరమైతే పై వైద్యాధికారి దష్టికి తీసుకెళ్ల వారికి ఉచితంగా పెద్ద హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకునే విధంగా సహకరిస్తున్నామని అన్నారు కావున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ ముప్పారం ఎంపీటీసీ జగన్ స్థానిక ఉప సర్పంచ్ యాకన్న ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెంకన్న సంపత్ వైద్య సిబ్బంది హెచ్ ఈ ఓ వెంకటేశాలు సూపర్వైజర్లు మంగమ్మ రవి ఏఎన్ఎం రోజా భూలక్ష్మి ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడూరు సబ్ సెంటర్లో గురువారం ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ నాయక్, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్ , మండల స్పెషల్ ఆఫీసర్ మంకిడి ఎర్రయ్య, ఎంపీడీవో విజయలక్ష్మిలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యమునా, హెచ్ఈఓ లోక్య నాయక్, వైద్య సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి నూకల







సురేందర్, మండల మహిళా అధ్యక్షురాలు ఐలబోయిన సమ్మక్క, గూడూరు గ్రామ కార్యదర్శి భీమా నాయక్ లు పాల్గొన్నారు.

మరోసారి గారడీ మాటలు

ఖమ్మం టీఆర్ఎస్ సభలో సీఎం కేసీఆర్ మాటలు



నవతెలంగాణ -మట్టెవాడ

కూటిలో రాయి తియలేనోడు యెట్ల రాయితీస్తానే సామెతగా ఖమ్మం బిఆర్ యస్ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు ఉన్నాయనీ బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. శివనగర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన జిల్లా బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు గురువారం వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో కొండేటి శ్రీధర్ అధ్యక్షతన ఖమ్మంలో కేసీఆర్ నిర్వహించిన సభకు కౌంటర్ గ నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చెప్పేటిది ఒకటి చేసేటివి మరొకటి అనేలా సీఎం చంద్రశేఖర్ మాటలు ఉంటాయని తెలంగాణ సాధించక ముందు నుండి సాధించిన తర్వాత ఏవైతే మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టాడు అదే మాటలు ఖమ్మం సభలో మరోసారి చెప్పాడన్నారు. రాష్ట్రం సిద్ధించాక తెలంగాణకు దళితున్ని మొట్టమొదటి ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేశాడని ఉపముఖ్యమంత్రిగా దళితునికి ఇచ్చి రెండు నెలల్లోనే అవమాన పరిచిదించేసాడని అన్నారు. రాష్ట్రంలో ఛాంబర్ లో ఒక్కమంత్రి దళిత సోదరులు లేరన్న విషయాన్ని దళితులు అందరూ గమనించాలని రాష్ట్రంలో ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు ఇస్తానని తూతూ మంత్రంగా ఇచ్చేసి నేడు దేశంలో ఉన్న అన్ని దళిత కుటుంబాలకు ఇస్తానని మోసపూరిత మాటలను రాష్ట్రంలోని దళిత సోదరులు గమనించాలని కోరారు. విద్యను వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద ప్రజల బతుకులు ఆగం చేసి బినామీలకు అందలం ఎక్కించే సామాన్యులకు విద్యను వైద్యన్నీ దూరం చేసే కుట్రలు రాష్ట్రంలో జరుగుతున్నాయని తెలంగాణ ప్రజలకు లిక్కర్కు బానిసలను చేసి కార్మిక కర్షకులను దోచుకుంటున్న మహానుభావుడు కేసీఆర్ అని అన్నారు.

మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని ఐదు లక్షల అప్పుల రాష్ట్రంగా చేసిన గొప్ప ఘనుడని ఇలాంటి వ్యక్తి దేశానికి వెళ్లి ఉద్ధరిస్తానని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. తన కుటుంబానికి తప్ప రాష్ట్రంలో ఏ ఒక్కరికి పదవులు ఇవ్వని కెసిఆర్ భారత్ రాష్ట్ర సమితి పేరుతో దేశానికి సేవ చేస్తాడని ప్రగల్భాలు పలుకుతున్నాడని జాతీయ అధ్యక్షున్ని సామాన్యు నికి కట్టబెట్టే ధైర్యం దమ్ము ఉందా ? అని ప్రశ్నించారు. బిజెపి పార్టీలో సామాన్యులు సైతం రాజ్యాధికారం చేస్తున్నారని ఆ ఘనత నరేంద్ర మోడీకి చెందుతుందని అది యావత్ దేశానికి తెలుసన్నారు. దేశంలో ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీక రణకు అవుతున్నాయని అంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ నీ మూయించాడని, డబుల్ బెడ్ రూములు అని ఏఒక్కరికి ఇవ్వలేదని నిత్యం ప్రజలకు రవాణాకు ఉపయోగపడే ఆర్టీసీకి ఆదుకోకుండా ప్రశ్నించే కార్మిక సంఘాలను విచ్ఛిన్నం చేశాడని అన్నారు. సీఎం మాట్లాడే ప్రతి గర్జి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

ఈ ప్రెస్ మీట్లో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, తూర్పు బీజేపీ కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్,వంగాల సమ్మిరెడ్డి. ఆకారపు మోహన్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, మార్టిన్ లూథర్, మాదాసు రాజు, రత్నం సతీష్ షా, భైరి శ్యామ్‌సుందర్, గోదాసు చిన్న మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సింగారపు సుజాత, కొత్తపల్లి రాజేష్, వెంకటేశ్వర్లు జిల్లా పదాధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

గురుకుల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



నవతెలంగాణ కాజీపేట

విద్యార్థులు ప్రతి అవకాశన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మడికొండ సిఐ వేణు, గురుకుల విద్యాసంస్థల ఆర్సిఓ విద్యారాణి అన్నారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదివిన విద్యార్థులు జాతీయస్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో సీటు సాధించి, ప్రతిభా పురస్కారా బహుమతిని అందుకుంటున్నా రు. చదువులో విద్యార్థుల మధ్య పోటీతత్వాన్ని పెంపొం దించి ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభు త్వం ప్రోత్సాహక బహుమతులు ప్రవేశపెట్టి నూతన ఒరవ డికి శ్రీకారం చుట్టింది.ఐఐటీలో సీటు సాధించిన విద్యా ర్థులకు 50,000, ఎన్ఐటిలో 40 వేలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ఎంపికైన విద్యార్థులకు 30,000 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్నారు. కాజీపేట మడికొండ నందు గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల నందు 2020-21 విద్యా సంవత్సరం కి నగదు ప్రోత్సాహక బహుమతికి ఎంపికైన విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్, హనుమకొండ జిల్లా సమన్వయ అధికారి డి.ఉమామహేశ్వరి అధ్యక్షతన నిర్వహించగా కార్యక్ర మా నికి ముఖ్యఅతిథిగా మడికొండ సీఐ వేణు, ఆర్సిఓ విద్యా రాణి హాజరై పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్యా బోధన అందించడానికి అధ్యాపక బందం నిరంతరం శ్రమిస్తుంది. ప్రత్యేక ప్రణాళికతో బోధన సాగిస్తుండటంతో విద్యార్థులు ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల విద్యార్థులతో సరి సమానంగా పోటీ పడుతున్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటుతూ, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీటు సాధిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.

ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియం చేసుకుని ఉన్నత స్థాయి ఎదగాలని అన్నారు. బాసర మెడికల్ కాలేజ్ మొయినాబాద్ లో సిహెచ్ నవ్య ఎంబీబీఎస్, అస్మిత బిఏఎంఎస్ హైదరాబాద్ బిఆర్కేఆర్ ఆయుర్వేదిక్ మెడిసిన్ కళాశాలలో,రమ్య బిఎస్సి అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్రనగర్, నీరజ నిట్ ఢిల్లీ, యోహాన నిట్ కాలికట్‌లలో సీటు సాధించి నగదు పురస్కారాలు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దివ్య, అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బాలవికాస పీడీటీసీ 20వ వసంత ఉత్సవాలు

నవతెలంగాణ-కాజీపేట

నేడు బాలవికాస పిడిటిసి 20 వసంతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాలవికాస వ్యవస్థాపకులు బాల తెరిస్సా అంద్రే జింగ్రస్ అధ్యక్షతన జరు గుతుందని బాలవికాస సంస్థ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 47 సంవత్సరాలుగా వేలాది గ్రామాలలో అనేక స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో పలు అభివద్ధి పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విశిష్ట అనుభవాన్ని గడించిన బాలవికాస సమర్థమైన సేవకులను తయారు చేయాలని సంకల్పంతో 2002లో బాలవికాస పీపుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను స్థాపించింది. సామాజిక అభివద్ధిలో అనేక రకాల శిక్షణలు అందిస్తూ విశ్వవిఖ్యాత విజ్ఞాన వికాసానికి కేంద్ర బిందువుగా విరజిల్లుతున్న బాలవికాస పీపుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ 20 వసంత ఉత్స వాలు వేడుకలను నేడు కాజీపేట ఫాతిమా నగర్ నందు గల బాలవికాస శిక్షణ కేంద్రం నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ బిషప్ ఉడుముల బాల, బాలవికాస అనుబంధ సంస్థ కెనడాలోని సోపర్ నుండి ప్రెసిడెంట్ ఎరిక్, డైరెక్టర్ శోభా తదితర ముఖ్యం తో పాటుగా 700 మంది ప్రముఖులు పాల్గొన్న ఉన్నట్లు తెలిపారు.



చింతనెక్కొండలో మిర్చి రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండ లో గురువారం తేజ మిర్చి పండించిన రైతులకు అవగాహన సదస్సును సర్పంచ్ సుష్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో మిర్చి కొనుగోలు కంపెనీలతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, మిర్చి పండిస్తున్న రైతుల దగ్గర నుండి నేరుగా కల్లాల నుండి కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు ధరను చెల్లించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు కల్లాలవద్దనే నాణ్యతను పరీక్షించి వారికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేస్తున్నామని వారికి రవాణా



ఖర్చులు సమయము, తరుగు, తూకంలో మోసం జరగకుండా కల్లాల వద్దనే కొనుగోలు చేస్తామని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఈ మిర్చి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని వారు మార్కెట్లోకి వెళ్ళినప్పుడు నానా రకాల ఇబ్బందులు రైతులు పడుతున్నారని మార్కెట్‌కి వెళ్ళిన తర్వాత మధ్యవర్తులు అడిగిన రేటుకు వారి పంటను ఇచ్చి రావాల్సి వస్తుందని రోజులకొద్దీ మార్కెట్లో ఉండాల్సి వస్తుందని ,ఆరుగాలం కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధర రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి పంటను వారు కల్లాల వద్దనే అమ్ముకునే రోజులు రావాలని ఆ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాషిణి, మౌనిక, డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ సరిత, ఏఎం తోటకూరి కష్ణమూర్తి, సీసీలు రమాదేవి, సుధాకర్, కాంతయ్య, రవీందర్‌రాజు, ఏవో రాకేష్, వివోఏ లు నరసింహులు, యకస్వామి, రైతులు వివోఏలు వివో అధ్యక్షరాలు పాల్గొన్నారు.



అంధత్వ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం







నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్రంలో ప్రతిఒక్కరికి సంపూర్ణఆరోగ్యమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని కోనాపురం, మండలం చెన్నారం లో ఏర్పాటు చేసన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ చేతుల మీదుగా ప్రా రంభించారు. కంటి పరీక్షల కోసం వచ్చిన వారితో మాట్లాడిన ఎమ్మెల్యే పలువురికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాలు, ఆకాంక్ష మేరకే సీఎం కేసీఆర్ పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన కళ్లద్దాలను ఏఎన్ఎంలు ఇంటికే తెచ్చి ఇస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమమే కాదు ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు మన సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటిసి మార్గం బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రాయుడు, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, చెన్నారం సర్పంచ్ భాస్కరరావు, వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలంధర్ రెడ్డి, కమిషనర్ గొడిశాల రవీందర్, వార్డు కౌన్సిలర్ పాలకుర్తి సుజాత సారంగపాణి, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, ఎండి.అజీమ్, మండల ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారులు, నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు మీ ఇంటి వెలుగు : పెద్ది

నల్లబెల్లి : కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కంటి వెలుగు మీ ఇంటి వెలుగులు అవుతాయని తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సి హాస్టల్ ప్రాంగణంలో సర్పంచ్ నానబోయిన రాజారామ్, వైద్య అధికారి ఆచార్య ఆధ్వర్యంలో మండలంలోని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేడపల్లి సర్పంచ్ లావుయ్యా తిరుపతి, పి హెచ్ సి వైద్య అధికారి శశి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిన్న జరిగిన మహాసభలో ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రిలు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వెంటనే మా రాష్ట్రాలలో కంటి వెలుగు అమలయ్యే విధంగా చూస్తామని క్షణం ఆగకుండా ప్రకటించడం ఎంతో సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఆర్డీవో శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్, ఎమ్మార్వో మంజుల, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ జహీరుద్దీన్, రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్, ఇతర గ్రామాల సర్పంచులు, నల్లబెల్లి ఎంపీటీసీ జన్ను జయరావు, ఇతర గ్రామాల ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ దాసరిలతనాగేశ్వరరావు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : ప్రతి ఇంట్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగ ప్రతిష్టాత్మకంగా రెండవ విడత చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని 40వ డివిజన్ ఉర్సు సిఆర్సి భవన్ లో గురువారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కంటి పరీక్షలు నిర్వహించే పరికరాలను కళ్ళజోళ్లను పరిశీలించి వైద్యులతో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటిచూపు సరిగాలేని నిరుపేదలందరు ఈ శిబిరాలకి వెళ్లి పరీక్షలు చేపించుకోవాలని కోరారు. తాను కూడా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్ళద్దాలను కంటిపరీక్షలు చేసుకొని తీసుకున్నానని,కళ్ళద్దాలని అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కాజీపేట వెంకటరమణ, వైద్య సిబ్బంది, స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవితో పాటు నియోజకవర్గంలోని డివిజన్ల కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ఆర్పీలు, అంగన్వాడీలు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాయంపేట : అంధత్వ రహిత సమాజ స్థాపనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శాయంపేటలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో, సూర్య నాయక్ తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాలను గురువారం జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి పాల్గొని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు కందకట్ల రవి, భూక్య రమేష్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయి కష్ణ, నాయకులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ గారి ఆదేశానుసారం బాలసముద్రం అంగన్వాడీ కేంద్రంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 6వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ చెన్నం మధు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులకు దగ్గరుండి కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పరీక్షలు చేయించి వారి కంటి చూపు స్థితిని ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కంటి వెలుగు పరీక్షల ద్వారా అనేక మంది కంటి చూపు సమస్యలకు పరిష్కారమయిందన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి చూపు సమస్యలు గల చాలా మందికి ఉపశమనం కలుగుతుందన్నారు. కాబట్టి ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్వి,వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఆశా వర్కర్లు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణాలత భాస్కర్ పిలుపునిచ్చారు. కంటి వెలుగు రెండో మిగతా కార్యక్రమాన్ని గురువారం 19వ డివిజన్ వీకర్ సెక్షన్ లోని స్వశక్తి భవన్ లో స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి జబ్బులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు వైద్య నిపుణులచే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పద్మ గంగాధర్, వేముల నాగరాజు, ఈటెల ఉమా మహేందర్, బొట్ల సదనందం, దేవర ప్రసాద్, గజీపాక సుధాకర్, మర్రి చందు, క్యాతం రంజిత్, చిలువేరు పవన్, బ్రహ్మాచారి, కిరణ్, ముత్తయ్య, రాజు, శేషు, తదితరులు పాల్గొన్నారు.

పరకాల : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని స్థానిక యునాని హాస్పిటల్ ఐదవ వార్డు పరిధిలో మున్సిపల్ కమిషనర్ శేషు అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం నిరుపేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని అన్నారు .కంటి వెలుగు ద్వారా ఎంతో మందికి కళ్ళజోళ్ళు పరీక్షలు చేయించి అందించడం చాలా శుభసూచకమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత రామకష్ణ ,వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ గొర్రె ప్రవంతి రాజు, జిల్లా కంటి వెలుగు వైద్య అధికారి లలితాదేవి, ఆర్డిఓ రాము నాయక్ ,తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి మొగిలి ,స్థానిక కౌన్సిలర్లు ,నాయకులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ : అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్సీ బండా ప్రకాష్ అన్నారు. గురువారం 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు తో కలిసి న్యూ శాయం పేట లోని పిఎచ్ సి లో కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం టిఆర్ఎస్ ఆవిర్భావ సభ వేదికగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కంటి ఆరోగ్యం కోసం వందరోజుల పాటు కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని,అంధత్వ రహిత తెలంగానే లక్ష్యం అని ఆయన తెలిపారు. కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ డివిజన్ వాసులు కంటి వెలుగు ను వినియోగించుకోని పరీక్ష చేయించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజ్ కుమార్, మౌనిక, నర్సులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, స్థానికులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకుని అందత్వ బారి నుంచి రక్షణ పొందాలని ఆత్మకూరు ఎంపీపీ మార్క సుమలత-రజనీకర్, జడ్పీటీసీ రాధికరాజు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యాధికారి స్పందనతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దేశంలోని ఏ రాష్ట్రంలో లేదని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే అర్హతను బట్టి కళ్ళజోడు అందించడం జరుగుతుందని..మండల ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ సుధాకర్ రెడ్డి,ఎంపీవో చేతన్ రెడ్డి,ఉపసర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి,వార్డు సభ్యులు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, కాడబోయిన రవి,రేవూరి ప్రవీణ్ రెడ్డి,జయపాల్ రెడ్డి, ఎంపిటిసి ల ఫోరం మండల అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ,తిరుమలగిరి సర్పంచ్ రంపీస మనోహర్, బొల్లోజు కుమారస్వామి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : 54వ డివిజన్ పోచమ్మకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్ ఈ సందర్భంగా కంటి వెలుగు శిబిరం ప్రారంభం అనంతరం పరీక్షల కోసం విచ్చేసిన వారికి ఈ ప్రత్యేక శిబిరం ప్రాధాన్యతను వివరించి పరీక్ష చేసుకున్న ప్రజల కంటి చూపు మెరుగుదల గురుంచి ఆరా తీశారుఅనంతరం తానే స్వయంగా వైద్య సిబ్బంది పర్యవేక్షణలో కంటి పరీక్షలు చేసుకుని వారి సూచన మేరకు అద్దాలు తీసుకున్నారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు గుంటి రజిత శ్రీనివాస్, సోదా కిరణ్, చెన్నం మధు,డిఎంహెచ్ఓ సాంబశివరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే అన్నారు. ఈ సందర్భంగా ఖానాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన పరికరాలను పరిశీలించి మాట్లాడారు.వద్దులకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఎంతో దూరం వెళ్లి ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకొని లక్షలు ఖర్చు చేసే కన్నా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కండ్లకు సంబంధించి అన్ని పరీక్షలు చేసి అవసరమైన మందులు, కళ్ళజోడు ఎటువంటి ఖర్చులేకుండా ఇస్తారన్నారు. ధర్మరావుపేట గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, జడ్పిటిసి సభ్యులు బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎంకేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూకలిసి విజయవంతం చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ ప్రజల గురించి ఆలోచించి ప్రజలకు అవసరమయ్యే పథకాలు తీసుకువస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు శాఖమూరి చిరంజీవి హరిబాబు, వెన్ను శతి పూర్ణచందర్, మాజీ జెడ్పిటిసి బాలు, ఎంపీడీవో సుమనవాణి, ఎంపీఓ రవి, పంచాయతీ కార్యదర్శులు సుప్రజ, చంద్రశేఖర్ ఆయా గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పరకాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చాతరాసి రమాదేవిసుధాకర్‌రావు అన్నారు .గురువారం రాష్ట్రవ్యా ప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ కంటిచూపు అందించాలనే సంకల్పంతో రెండవ కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని అలియాబాద్ గ్రామంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో స్థానిక మండల బి ఆర్ ఎస్ పార్టీ చల్ల యూత్ అధ్యక్షులు చాతరాసి సనత్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచ్ చాతరాసి రమాదేవి- సుధాకర్ రావు ప్రారంభించారు.

.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోరే రమేష్ ,ఉపసర్పంచ్ శ్రీనివాసరావు ,గ్రామ కార్యదర్శి శైలజ, స్థానిక కంటి వెలుగు కార్యక్రమ సిబ్బంది ,గ్రామ సిబ్బంది సుమన్, తదితరులు పాల్గొనగా జిల్లా కంటి వెలుగు కార్యక్రమం ఇన్చార్జ్ డాక్టర్ లలితాదేవి కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు.

సంగెం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంగెంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కోట శ్రీవాత్సవ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ మాట్లాడుతూ మండలంలో రెండు టీములు ఏర్పాటు చేసి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి అయిదు గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు కేటాయించిన తేదీలలో ఈ కంటి వెలుగు వైద్య బందం వస్తుందని ఆయా గ్రామాల 18 సంవత్సరాల పైబడిన ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గుండేటి బాబు, ఎంపిటిసి మల్లయ్య, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కందగట్ల నరహరి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, తహసిల్దార్ రాజేశ్వర్ రావు, ఎంపీఓ కొమురయ్య, స్తానిక వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు ఆశ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును మండల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత సూచించారు. గురువారం వేలేరు రైతు వేదికలో ఏర్పాటు కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కూడా చూపు సమస్యతో భాధపడకూడదని గొప్ప ఆలోచనతో సీఎం కేసీఆర్ కంటి వెలుగును ప్రారంభించాడని తెలిపారు. కంటి వెలుగు పథకాన్ని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వారి రాష్ట్రంలో అమలు చేస్తామని చెప్పడం సీఎం కేసీఆర్ పాలనకు అద్దం పడుతోందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వెంకటేశ్వరరావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి, ఎంపీడీఓ జవహర్ రెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, ఎంపీటీసీలు సంధ్య భూపతి రాజు, బత్తుల జ్యోతి నిరంజన్, పీహెచ్ సీ డాక్టర్ ఆనంద్ కుమార్, డాక్టర్ గీతారాణి, హెచ్ఈఓ వెంకటేశ్వరరావు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, అధికారులు, నాయకులు, అంగన్ వాడి టీచర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : కొండపర్తి గ్రామ పంచాయతీ వద్ద రాష్ట్ర ప్రభుత్వము అంధత్వ నివారణ కోసము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గురువారం సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్రావు, వైస్ ఎంపీపీ తంపల మోహన్ ముఖ్య అతిథుల సమక్షంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, మండల స్పెషల్ ఆఫీసర్ జి నాగేశ్వరరావు, ఎంపిఓ రఘుపతి రెడ్డి, ఉపసర్పంచ్ సంపత్ రావు, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, వార్డ్ సభ్యులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాష్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సురేష్, వైద్య బందం, ఆశలు, ఏఎన్ఎం, అంగన్ వాడి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని కమలాపూర్ మాదన్నపేట భీంపల్లి గ్రామాలలో రెండో విడత కంటి వెలుగు పథకాన్ని స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్ తో కలిసి ఎంపిపి తడక రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి లాండిగే కళ్యాణి ,పేరాల సంపత్ రావు, తెలంగాణ రాష్ట్ర రైతు వేదిక నాయకులు, సర్పంచ్ లు కట్కూరి విజయ తిరుపతి రెడ్డి , చరణ్ పటేల్ , జవ్వాజి పద్మ , తాసిల్దార్ రాణి , ఎంపీడీవో పల్లవి ,ఎంపీ ఓ విమల, కంటి వెలుగు డాక్టర్లు శివకుమార్ , మౌనిక, పంచాయతి సెక్రటరీ మాదనపేట చైతన్య ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ,ఎంపీ యుపిఎస్ మాదన్నపేట స్కూల్ హెడ్మాస్టర్ సమ్మిరెడ్డి , మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంపీహెచ్వో కే రమేష్ ,పీ హెచ్ ఎన్ జే దయామణి , హెల్త్ సూపర్వైజర్లు: సిహెచ్ శోభ, విప్లవ కుమార్ ,మేరీ విజయ, పి వెంకటరమణారెడ్డి,సిస్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆప్టర్ మెట్రిస్టులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : పేద ప్రజలకు వైద్య సేవలు మరింత సులభతరంగా అందుబాటులోకి తేవాలని భావనతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వము ప్రారంభించిందని ఈ సువర్ణ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలంకానిపేట సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కర్పురపు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అలంకానిపేట ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడతను కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్, ఎంపిటిసి ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని సమస్యలున్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య, మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ అర్చన, ఏఎన్ఎంలు అరుణ కుమారి, సుజాత, ఆశావర్కర్లు, యూత్ అధ్యక్షులు గార్లపాటి నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కోట శ్రీ వత్స సూచించారు.మండల కేంద్రం లోని గ్రామంచాయతీ కార్యాలయం లో గురువారం ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు, సిబ్బందికి,వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి సంజీవ రెడ్డి, ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్,ఎంపిఓ పాక శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి, ఎంపిటిసి లు రాజు,మహేంద్ర,పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి సర్పంచ్ చింత పట్ల మాలతి అన్నారు.మండల కేంద్రం లోని గ్రామంచాయతీ కార్యాలయంలో గురువారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఎంపిటిసిలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌రాజు, పంచాయతీ కార్యదర్శి రఘు,మెడికల్ ఆఫీసర్ నరేష్ కుమార్, ఆప్టమేటిరిస్ట్ నవీన్, మెడికల్ సూపర్ వైజర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొంకపాక లో ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,స్థానిక సర్పంచ్ వర్కాల రమేష్,చింత నెక్కొండ లో సర్పంచ్ సుష్మ ఆధ్వర్యం లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కాజీపేట : తెలంగాణ రాష్టంలో ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ కడిపికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, కంటి వెలుగు పథకాలను ఆయా రాష్ట్రాల్లో అమలు చేయాలని దేశ ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, జిల్లా రైతు బందు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, దర్గా సొసైటీ చైర్మన్ వనం రెడ్డి, మండల రైతు బందు సమితి అధ్యక్షులు సంపత్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు,వైద్య అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని యూపిహెచ్సి సోమిడీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధులత, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ మల్లేశం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని, స్థానిక శాసనసభ్యులు ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, దాస్యం వినయ భాస్కర్ సహకారంతో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, నాయకులు రాజు, ప్రసాద్, జ్యోతి, ఏఎన్ఎం ,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

62వ డివిజన్‌లో

62వ డివిజన్ కాజీపేట పట్టణం సోమిడి లోని యాదవనగర్ కమ్యూనిటీ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సోమిడి యూపీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధులత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ నేత్ర పరీక్షలు చేపించుకొవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాంపు మెడికల్ ఆఫిసర్లు డా ,యం రాజశేఖర్ ,డా ,కల్పన , హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు , ఏఎన్ఎం ,ఆశ , ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.





























జనగామలో కాంగ్రెస్

రాజకీయం రసవత్తరం..

- మరోసారి భగ్గుమన్న వర్గ పోరు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ కాంగ్రెస్ పార్టీలో ఇంతకాలం నివురు కప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు మరోసారి భగ్గుమనడంతో ఆ పార్టీలో రాజకీయం రసవత్తరంగా మారింది. జనగామ టికెట్ తనకే ఇవ్వాలని, ఒకవేళ ఇవ్వని పక్షంలో రాజీనామా సైతం చేస్తానని జంగా పేర్కొన్నట్టుగా వైరల్ అవుతున్న వీడియో రికార్డింగ్ కాల్ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలను, కిందిస్థాయి కార్యకర్తలను మరోసారి ఆందోళనకు గురిచేసింది. మరో ఏడాదిలోపే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇక్కడ నేతలంతా ఒకే తాటిపై వస్తారనే వారి ఆలోచనలు తలకిందులయ్యాయి. ఇప్పటికే జనగామ కాంగ్రెస్ లో ముగ్గురు నేతలు మూడు వేర్వేరు కుంపట్లను పెట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. టీపీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఒక వర్గం, డి సి సి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి మరో వర్గం, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరో వర్గంగా కాంగ్రెస్ పార్టీలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటువంటి తరుణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి చేసిన కామెంట్ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తాను ఎవరి శిష్యుడిని కాదని, లక్ష్మయ్య తన గురువే కాదని, ఆయన పార్టీలో ఎవరిని ఎదగనివ్వరని జంగా రాఘవరెడ్డి ఓ కార్యకర్తతో ఫోన్లో మాట్లాడిన రికార్డింగ్ వైరల్ గా మారింది.

మొదటి నుండి ఎవరికి వారే...:

జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మాజీ మంత్రి, టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఇరువురు నేతలు సఖ్యతగా వ్యవహరించిన సంఘటనలు చాలా అరుదనే చెప్పాలి. ఇరువురు నేతలు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే మండల కమిటీలను, పట్టణ కమిటీలను నియమించుకొని ముందుకు సాగుతున్నారు. అధిష్టానం ఇచ్చిన కార్యక్రమాలను సైతం వేరువేరుగా నిర్వహిస్తుండడం విశేషం. దీంతో కార్యకర్తల్లో కొంత అయోమయం ఏర్పడినప్పటికీ ఏనాటికైనా నేతలు కలవకపోతారా అనే ధీమా వ్యక్తం అయ్యేది. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉన్నందున ఎన్నికల సమయానికి అంతా ఒకటవుతారనే అభిప్రాయం కనిపించేది. తాజాగా జంగా రాఘవరెడ్డి మాట్లాడిన కాల్ రికార్డింగ్ వైరల్ గా మారడంతో కార్యకర్తల్లో నెలకొన్న ఆశ కాస్త ఆవిరైందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. మంత్రిగా ఉన్న సమయంలో పొన్నాలకు తానే పది కోట్ల కమిషన్ ఇప్పించానని జంగా పేర్కొనడం ఈ సందర్భంగా గమనార్హం. కొమ్మూరి ప్రతాపరెడ్డికి టికెట్ రాకుండా ఉండేందుకు పొన్నల లక్ష్మయ్య తాను కలుస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని కొట్టిపారేయడం విశేషం. తనకు ఎవరూ గురువు లేరని తన ఎవరికైనా పని చేయలేదని రాఘవరెడ్డి రికార్డింగ్లో పేర్కొన్నారు. పైగా ఆ రికార్డింగ్ తనదేనని ధ్రువీకరించారు. దీంతో పొన్నాల లక్ష్మయ్య జంగా రాఘవరెడ్డిల మధ్య దూరం మరింతగా పెరిగిందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇంతకాలం వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి జంగా రాఘవరెడ్డి వెళ్తున్నారనే ప్రచారం జరిగింది. కానిజంగా రాఘవరెడ్డి మాత్రం జనగామ కావాలని అధిష్టానం వద్ద పట్టు పట్టినట్లు ఈ కాల్ రికార్డింగ్ స్పష్టం చేస్తుంది. జనగామ టికెట్టు తనకు ఇవ్వని పక్షంలో రాజీనామా సైతం చేస్తానని అధిష్టానానికి హెచ్చరిక చేసినట్లు జంగా పేర్కొన్నారు.

పాత రికార్డింగ్ : జంగా రాఘవరెడ్డి

వైరల్ అవుతున్న రికార్డింగ్ తనదే అయినప్పటికీ తాజాది కాదని, పాతదని, దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు.

మున్నూరు కాపు ఫెడరేషన్ ఏర్పాటుచేయాలి

సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షుడు లింగయ్య పటేల్

నవతెలంగాణ- ములుగు



మున్నూరు కాపు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు చల్ల లింగయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. వేదిక జిల్లా అధ్యక్షులుగా నల్లెళ్ళ కృష్ణ మూర్తి పటేల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు కూడా వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నారని పంటల దిగుబడి రాక, అప్పులకు భరించలేక భూములు అమ్ముకొని వ్యవసాయ కూలీలు గా మారిపో యారన్నారు. బీఆర్ఎస్ రెండు పర్యాయాలు అధికారంలోకి రావడానికి మున్నూరు కాపులు సంపూర్ణ మద్దతు తెలిపినట్టు గుర్తు చేశారు. వారికి జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయించాలన్నారు. రైతు కూలీలు గా మారిన వారికి అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించాలన్నారు. మున్నూరు కాపు ఫెడరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ గా కాపు నాయకుడిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలోసామాజిక న్యాయ వేదిక ములుగు నియోజకవర్గం అధ్యక్షులు పోరిక శామాల్నాయక్, యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవియాదవ్,సామజిక ముస్లిం న్యాయ వేదిక జిల్లా నాయకులు మహమ్మద్ ఉస్మాన్, సామాజిక రజక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఓదెలు,ఆరెకటికే, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

ఎంఎస్పి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని భాతలరాజు భవనంలో జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో నూటికి 95 శాతం ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ లు ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. పార్టీలకు అతీతంగా ఏబీసీడీ వర్గీకరణ కోసం ఉద్యమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి వర్గీకరణ సాధించుకోవాలని అన్నారు. అనాధ పిల్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డులు, గురుకుల కళాశాల విద్యా విధానంతో పాటు కేంద్ర రాష్ట్ర రంగాల్లో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల ఇన్చార్జిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కోకన్వీనర్ నోముల శ్రీనివాస్ ,నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, జిల్లా సీనియర్ నాయకులు సురేష్, నరేష్, మారపాక లచ్చయ్య, లతోపాటు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-జనగామ





రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జనగామ పట్టణం బాణాపురంలో అదనపు కలెక్టర్ త్రిపుల్ దేశాయి, డీసీపీ సీతారాములతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. స్వయంగా కంటి సమస్యను చూపించుకుని మందులను తీసుకున్నారు. కంటి సమస్యల పరీక్ష కోసం తెప్పించిన పరికరాల వివరాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దేశంలోని ఆయా రాష్ట్రాల కు చెందిన సీఎంలు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయా రాష్ట్రాల్లో అమలు చేయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తమ పట్టుదల దీక్షతో సాధించుకున్న తెలంగాణను మరింత అభివద్ధి చేసేందుకు అనేక పథకాలను తీసుకువస్తున్నారన్నారు. పేదలకు అత్యంత చేరోలో వైద్య సౌకర్యాలు కల్పించేందుకు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 26 క్యాంప్ లను ఏర్పాటు చేశామని, అందులో జనగామ పట్టణంలో రెండు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే జనగామ గ్రామీణ ప్రాంతాలలో 24 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. క్యాంపులలో ఏవి మిషన్స్, కళ్ళజోడ్లు,మందులు, అన్ని రకాల వసతులు కల్పించామని, సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఆర్డీవో మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ రజిని, తహసిల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

కంటి వెలుగుపై కళాజాత

మల్హర్‌రావు : దృష్టి లోపాలను దూరం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై గురువారం మండలంలోని రుద్రారం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కమ్మల ప్రవీన్ కుమార్ బృందం ఆధ్వర్యంలో కళాజాత ప్రోగ్రాం నిర్వహించారు. సర్పంచ్ ధనలక్ష్మీ, కళాజాత బందం జాడి సుమలత, సంగ్గెం శిరీష, సూదరి సురేందర్, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి : సర్పంచ్

గణపురం : రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెల్పూర్ గ్రామ సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచితంగా కంటి పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ కావటి.రజిత రవీందర్. ఎంపీటీసీలు చెన్నూరి రమాదేవి మధూకర్. పొనగంటి, సుధర్మ మలహల్రావు, ఉపసర్పంచ్ ఎండి రజియా, డాక్టర్ యు అన్వేషిణి, డాక్టర్ జి.స్వాతి. పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, విద్యాసాగర్ ఎండి అంజద్ తదితరులు పాల్గొన్నారు

మొగుళ్ళపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి జోరుక సదయ్యసర్పంచ్ లు ధర్మారావు, పద్మ వెంకట్ రెడ్డిలు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జడ్పిహెచ్ ఎస్ లో, మొట్లపల్లి జడ్పిహెచ్ పాఠశాల ఆవరణలో ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి, నవిత ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ముఖ్య అథితులుగా హాజరై ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం కంటి వెలుగు : ఎంపీపీ

తాడ్వాయి : పేదలకు వరం కంటి వెలుగు కార్యక్రమం అని తాడ్వాయి ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అధ్యక్షతన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ గొంది వాణిశ్రీ ప్రారంభించారు. మండలంలో తాడ్వాయి, బయ్యక్కపేట, బీరెల్లి మూడు గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచుల అధ్యక్షతన ప్రారంభించారు. ఆ గ్రామాల పరిధిలోగల కంటి జబ్బులతో బాధపడుతున్న రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య మండలంలోని కంటి వెలుగు కేంద్రాల నిర్వహణను పరిశీలించారు. తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్‌తో కలిసి వారు మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమం పేదలకు గొప్ప వరమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్, కంటి వెలుగు నోడల్ ఆఫీసర్ పవన్, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ చిరంజీవి డాక్టర్ రణధీర్, కాటాపుర్ పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ రంజిత్, డాక్టర్ స్వాతి, కొడిశెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, నేత్ర వైద్యులు సాయి ప్రియ, హెచ్ఈఓలు ఓ సమ్మయ్య బలుగూరి సమ్మయ్య పాల్గొన్నారు.

అద్భుతమైన కార్యక్రమం

నర్మెట్ట : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమం అద్భుతమైనదని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. గురువారం నర్మెట్ట మండల కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని నర్మెట గ్రామ పంచాయతీ ఆవరణలో నర్మెట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో ఎంపీపీ ప్రారంభించరు. జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ నాయక్ , జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, ఎంపీటీసీ ముక్కెర యాదమ్మ- రామస్వామి, ఉపసర్పంచ్ గోపగోని శ్రీనివాస్, తాసిల్దార్ రాజేష్ రెడ్డి, ఎంపీడీవో ఖాజా మహినిద్దీన్, ఎంపీ ఓ అరవింద్ చౌదరి వైద్యాధికారీ కిషోర్, పాల్గొన్నారు.

ఆధార్ కార్డు తప్పనిసరి : సర్పంచ్

మహదేవపూర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో గురువారం కంటి వెలుగు ఉచిత కంటి పరీక్షల కేంద్రంను జడ్పీటీసీ గుడాల అరుణ ప్రారంభించారు. శిబిరాన్ని ఎంపీపీ బి రాణిబాయి వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి సందర్శించారు. కంటి వెలుగు కు అర్హతగా ఆధార్ కార్డు తప్పనిసరి అని అన్నారు. ఆపరేషన్లు, మెరుగైన వైద్యం అవసరమైతే రేషన్ కార్డు గానీ, ఆరోగ్య శ్రీ కార్డుగానీ అవసరం ఉంటుందని అన్నారు. ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్,వార్డు సభ్యులు మెరుగు స్వప్న,కొక్కు మీనా,నూక ల గట్టమ్మ, కడార్ల శంకర్, ఎంపీడీఓ శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కంటి వెలుగు క్యాంప్‌ను ఎంపీపీ రాణిభాయ్ ప్రారంభించారు. సర్పంచ్ విలాసరావు, డీఎల్పిఓ సుధీర్‌కుమార్, డాక్టర్ జగదీష్, పలిమల ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి, ఎంపీవో ప్రసాద్, గ్రామ కార్యదర్శి వంటేరు సతీష్ అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. కాలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మమతా నాగరాజు, డాక్టర్ సుస్మిత, హెల్త్ వర్కర్ సత్యనారాయణ రాజా రమణయ్య పాల్గొన్నారు.

నెల్లుట్ల లో కంటివెలుగు ప్రారంభం

లింగాలఘనపురం : మండలం లోని నెల్లూట్ల జెడ్పీహెచ్ఎస్‌లో కంటి వెలుగు కార్యక్రమన్ని సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి, వార్డ్ సభ్యులు నర్సింహులు, భాస్కర్ కో ఆప్షన్ సభ్యులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు దర్మపురం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ ఈదునూరి రమాదేవి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య,మండల ప్రత్యేకాధికారి డీఈవో కే రాము, జిల్లా సివిల్ సప్లై అధికారి సంధ్యారాణి, వైద్యాదికారి రవి రాథోడ్ క్యాంప్ ఇన్చార్జి డాక్టర్ ఏల అనిల్ కుమార్, మనోజ్, ఎంపీడీవో తాటి సురేష్ కుమార్, మండల రైతు సమితి అధ్యక్షులు ఈదునూరి నరసింహారెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి,ఉప సర్పంచ్ తోటకూరి దశరథ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో...

మల్హర్‌రావు : కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ, తాడిచెర్ల ఆరోగ్య కేంద్రం చైర్మన్ చింతలపల్లి మల్హర్‌రావు గురువారం ప్రారంభించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండలంలో తాడిచెర్ల, రుద్రారం గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపిపి తెలిపారు. ఎంపీడీఓ నరసింహమూర్తి, తహశీల్దార్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, ఉప సర్పంచ్ చెంద్రయ్యసింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, సంగ్గెం రమేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..



కంటి వెలుగుతోనే ప్రతి ఇంట్లో వెలుగు

: డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ విపిన్

నవతెలంగాణ-మంగపేట

ప్రతి మనిషికి కంటి వెలుగు బాగుంటేనే ఆ ఇంట్లో వెలుగు ఉంటుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా గురువారం నుండి ప్రారంబించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని మంగపేట, నర్సింహాసాగర్, నర్సాయిగూడెం గ్రామాల్లో పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా విపిన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో మండలంలోని ప్రతి వ్యక్తి పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోని కంటి అద్దాలు ఉచింతగా పొందాలన్నారు. మండలంలో ఈ నెలాఖరు వరకు ప్రతి గ్రామపంచాయతీలో వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.













నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలి

- మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు
- ముంపు గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి





మేడిగడ్డ- కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వల్ల నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దిల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డిలతో కలిసి ముంపు ప్రాంత రైతులు చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రతి ఎకరాకు నీరు అందిస్తానని కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఇక్కడ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు ముంపు ప్రాంతాల రైతులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..మేడిగడ్డ బ్యాక్ వాటర్ ద్వారా 13 గ్రామాల కు చెందిన సుమారు 350 ఎకరాలు ముంపుకు గురవుతుందన్నారు.ఈ గ్రామాలకు చెందిన రైతులు పేద, మధ్యతరగతి చెందిన వారని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని వెంటనే వారికి న్యాయం చేయాలన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఈ గ్రామాల ప్రజలకు చుక్కనీరు రాకపోగా, వందలాది ఎకరాలు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్టు ముంపునకు గురవుతున్న పంట పొలాలకు ప్రతి ఎకరానికి రూ. 25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ జెడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీలు పంతగాని సమ్మయ్య, మలహలరావు, బుచ్చక్క, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, నాయకులు బుర్ర కొమురయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు ముంపు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతు నిరసన దీక్షకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్ రావు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో చేపట్టే రైతుల నిరసన దీక్ష కార్యక్రమానికి ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు జగన్ నాయక్,జనగామ స్వరూప బాపు, ఎంపీటీసీలు ఆవిర్నేని ప్రకాష్ రావు, ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు,సంగ్గెం రమేష్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సోషల్ మీడియా ఇంచార్జీ నాగరాజు తోపాటు మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాల్లో మానేరు బ్యాంక్ వాటర్ ద్వారా ముంపునకు గురవుతూ ఏటా పంటలు నష్టపోతున్న తాడిచెర్ల, మల్లారం, డబ్బగట్టు, కొండంపేట, వల్లేంకుంట, కుంభంపల్లి తదితర ముంపు ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్, తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

కడియం ఆర్థిక చేయూత

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని ఉప్పుగల్లు గ్రామపంచాయతీ పరిధి మాసిరెడ్డిగూడెం చెందిన గాదెపాక కొమురమ్మ మృతిచెందగా బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించి ఆర్థిక సాయంగా రూ. 5వేలు అందజేశారు. సర్పంచ్ గాదెపాక సువర్ణ ఆయోధ్య, ఎంపీటీసీ బాధావత్ దేవేందర్ నాయక్ ,నాయకులు నరేందర్ రెడ్డి, బి. వెంకన్న, వడ్లకొండ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

22న చలో నాగర్ కర్నూల్ ...

నవతెలంగాణ-రఘునాథపల్లి

ఈనెల 22న చలో నాగర్ కర్నూల్ దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభ ను జయప్రదం చేయాలని గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దబ్బెట రమేశ్,హర్షం అశోక్, బొడ్డు అనిల్ కుమార్,జిల్లా నాయకులు మేకేల నరేందర్, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీటీసీ అల్లిబిల్లి క్రిష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుడీ సుదర్శన్, బొల్లాపల్లి కుమార స్వామి (డిష్), గ్రామ అధ్యక్షులు కడారి రవి, జీడికంటి రజు కుమార్, బొల్లపల్లి కుమార్ స్వామీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోల్లురి పర్థీ రాజు, ఎడ్ల బాలు ఎడ్ల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథపల్లి మండలం దాసన్నగూడెం గ్రామానికి చెందిన వృద్ధుడు మచ్చ మల్లయ్య ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని గురువారం అడ్వకేట్ లోకుంట్ల సృజన్ కుమార్ పరామర్శించి రూ.2వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తా, ఎంపీడీఓ హసీన్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, ముసిపట్ల విజయ్, సోషల్ మీడియా ఇన్చార్జి రమ్య బాబురావు తదితరులు పాల్గొన్నారు

జెడ్పీ చైర్‌పర్సన్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తరం మండలం బోర్ల గూడెం గ్రామంలో ఉప సర్పంచ్ సువర్ణ మల్లేష్ కూతురి కర్ణ వేద కార్యక్రమంలో భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని పాల్గొని ఆశీర్వదించారు. సుదాటి జగపతిరావు కుమారుడు విగ్నేశ్వర్ రావు రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బోర్లగూడెంలో అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిజ కొండల్ రెడ్డి, ఎంపీటీసీ జాటోత్ వసంత, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య జాగతి నాయకులు ముదురుకోల్లా రవి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు హాజరు కావాలి

- వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

నేడు మండలంలో జూకల్ రైతువేదికలో జూకల్ చల్లగరిగా క్లస్టర్ పరిధిలోని రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, రైతులు హాజరు కావాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9:30గంటలకు జూకల్ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని చల్లగరిగ, జూకల్ చిట్యాల రైతులు తప్పనిసరిగా హాజరవ్వాలని కోరారు.

దళిత గిరిజన ఆత్మ గౌరవ దండోరా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల 22న నాగర్ కర్నూల్ లో నిర్వహించే దళిత,గిరిజన ఆత్మ గౌరవ సభ పోస్టర్ ను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల భూపాలపల్లి కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సభకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరి గారి ప్రితం పాల్గొంటారని,జిల్లా, మండలంలోని కాంగ్రెస్ గిరిజన,దళిత నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజా సమ్మయ్య, ఇందారపు ప్రభాకర్, కేశారపు చెంద్రయ్య, కుంట సది,ఇందారపు మొగిలి, ఇందారపు స్వామి, దుర్గాప్రసాద్, వన్నాల ఓదేలు, సమ్మయ్య పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

ఈనెల 22న కేటీకే ఓసీ-3 ప్రాజెక్టులో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు మాదాసు సుదర్శన్ తెలిపారు. గురువారం మండలంలోని బసవరాజుపల్లి కేటీకే ఓసి త్రీ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయనా మాట్లాడుతూ జనవరి 22న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భూపాలపల్లికి వస్తారని మరణించిన మాజీ వైస్ ప్రెసిడెంట్ కుటుంబాన్ని పరామర్శించి నూతనంగా నిర్మించిన తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం నూతన భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు సమీపంలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి కార్మికులు సూపర్వైజర్లు, గణపురం మండల ప్రజలు అత్యధికంగా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేటికే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఫిట్ సెక్రెటరీ మురళీకృష్ణ, నాయకులు చేరాలు, అసిస్టెంట్ బిట్ సెక్రటరీ రాము, ఓవర్మెన్ మహేష్, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు

కోటగుళ్ళ గోశాలకు దానా వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లోని గోశాల గోమాతలకు అప్పయ్యపల్లి సర్పంచ్ ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి దంపతులు రూ. 5వేలతో దాన బస్తాలను అందజేశారు. ఆలయ అబివృద్ధితో పాటు గోశాల నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని శశిరేఖ రామచంద్రారెడ్డి దంపతులు అన్నారు. గోశాల గోవులకు దాన బస్తాలు అందజేసిన సర్పంచ్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

లబ్ధిదారులతో కేంద్ర మంత్రి 'ముఖాముఖి'

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్ర మంత్రి బి ఎల్ వర్మ 22 జనవరి 2023 ఆదివారం రోజున మధ్యాహ్నం ఒంటిగంటకు కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులైన ప్రజల తోటి ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం నేరుగా అందిస్తున్న పథకాల లబ్ధిదారులతో మంత్రి ముఖాముఖి మాట్లాడతారని అదేవిధంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతోటి సమావేశం కలదన్నారు. ఈ యొక్క సమావేశం పీ ఎస్ ఆర్ గార్డెన్స్ పస్రా నందు కలదు ఇట్టి సమావేశానికి మండలంలోని కిసాన్ సన్మాన యోజన పథక లబ్ధిదారులు ఉచిత గ్యాస్ లబ్ధిదారులు ఉచిత కరుణ వ్యాక్సిన్ లబ్ధిదారులు ఉచిత రేషన్ లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాటి కష్ణ జవహర్ నాయక్ సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి కర్ర సాంబశివరెడ్డి రుద్రారం సురేష్ కొండూరి నరేష్ మల్లెల రాంబాబు సామర్ల శ్రీనివాస్ కంచర్ల చంద్రశేఖర్ ఎదునూరి రమేష్ యార్లగడ్డ నాగేశ్వరరావు కొత్త సుధాకర్ రెడ్డి కొమరపాలెం ధర్మారావు యార్లగడ్డ సావిత్రమ్మ నగరపు రమేష్ గాజుల కష్ణ జినుకల కష్టాకర్ రావు నాగూర్ మీరా తదితరులు పాల్గొన్నారు.